

8 పేజీలు

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
మెదక్
ఆదివారం | 26 నవంబర్ 2023 | www.navatelangana.com

కాంగ్రెస్, బీజేపీలు గ్రాఫ్‌ను కోల్పోయాయి

- ఈ ఎన్నికల్లో బీఆర్ఎస్‌దే ఘన విజయం
- కేసీఆర్ నాయకత్వంపై ప్రజలకు సంపూర్ణ విశ్వాసం
- రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షులు బి. వినోద్ కుమార్ సిటీలో...



ఎంఐఎం చేతిలో బీఆర్ఎస్ కారు స్టీరింగ్..

- బీజేపీ అధికారంలోకి వస్తే బీసీనే సీఎం
- సెప్టెంబర్ 17న తెలంగాణ విమోచన దినాన్ని అధికారికంగా నిర్వహిస్తాం
- బీజేపీ సకల జనుల విజయ సంకల్ప సభలో కేంద్ర మంత్రి అమిత్ షా మెయిన్‌లో...



డీలా పడుతున్న...
హస్తం



- నర్సాపూర్, మెదక్‌లో కొత్త అభ్యర్థులు
- జహీరాబాద్, హుస్నాబాద్‌లో నాన్ లోకల్ సమస్య
- గజ్వేల్, సిద్దిపేటలో కనిపించని ప్రచారం
- అందోల్, సంగారెడ్డి, పటాన్‌చెరులో ఎదురీత
- అందరిలోనూ గెలుస్తున్నామనే ఓవర్ కాన్ఫిడెన్స్
- ద్వితీయ, తృతీయ శ్రేణి నాయకుల పట్ల అశ్రద్ధ
- అగ్ర నేతల సభలకు జనం అంతంతే

నవతెలంగాణ-మెదక్ ప్రాంతీయ ప్రతినిధి

'హస్తం పార్టీ ఢీలా పడుతోందనే చెప్పాలి. మొదట్లో కనిపించిన జోష్ తగ్గుతూ వస్తోంది. ప్రభుత్వ వ్యతిరేకత ఉన్నప్పటికీ దానిని ఉపయోగించుకునే విషయంలో కాంగ్రెస్ అభ్యర్థులు విఫలమవుతున్నారనే చర్చ ఉంది. కాంగ్రెస్ గాలి వీస్తుందని, తామే గెలుస్తున్నామనే ఓవర్ కాన్ఫిడెన్స్ వచ్చింది. నామినేషన్ల ప్రక్రియ వరకు క్యాడర్, లీడర్లకు ప్రాధాన్యత ఇచ్చిన అభ్యర్థులు ప్రస్తుతం వాళ్లను పట్టించుకోవట్లేదు. నాన్‌లోకల్ అభ్యర్థులకు స్థానిక నాయకత్వం సహాయ నిరాకణ చేస్తుంది. కొత్త అభ్యర్థులకు క్యాడర్‌తో లింక్ లేక కలుపుకుపోయే పరిస్థితిలేదు. సీనియర్లంతా ఎదురీదుతున్నారు. జాతీయ నాయకుల సభలకు జనం ఆశించిన మేర రావట్లేదు. భారీ ఎత్తున డబ్బులు ఖర్చు చేస్తారని ప్రచారం జరిగిన అభ్యర్థులు సైతం ద్వితీయ, తృతీయ శ్రేణి నాయకులకు పైసా ఇవ్వట్లేదనే చర్చ ఉంది. వాళ్లంతా పట్టీపట్టనట్టు ఉంటున్నారు.'

వివరాలు 2లో

రూ.3కోట్ల విలువ గల గంజాయి పట్టివేత

- వాహన తనిఖీల్లో 635 కిలోలు స్వాధీనం
- వివరాలు వెల్లడించిన జిల్లా ఎస్పీ రూపేష్ కుమార్

నవతెలంగాణ-కంది



అక్రమంగా తరలిస్తున్న రూ. 3కోట్ల విలువ గల ఎండు గంజాయిని సంగారెడ్డి రూరల్ పోలీస్ టాస్క్‌ఫోర్స్ సిబ్బంది శని వారం పట్టుకున్నారు. జిల్లా ఎస్పీ చెన్నూరి రూపేష్ కుమార్ విలేకర్ల సమా వేశంలో వివరాలు వెల్లడించారు. నమ్మద ^గిన సమాచారం మేరకు సంగారెడ్డి రూరల్ పోలీసు స్టేషన్ పరిధిలో ఉన్న కింగ్స్ దాబా వద్ద పోలీసులు వాహన తనిఖీ చేపట్టారు. ఈ క్రమంలో టీఎస్08యూజే8769, ఎంహెచ్27బీఎక్స్7748 అనే నెంబర్ గల రెండు మహీంద్రా బొలేరో మిని గూడ్స్ వాహనాల్లో ఎండు గంజాయి పట్టుబడింది. ఈ వాహనాల ట్రాలీ కింది భాగంలో ఖాళీ స్థలం ఏర్పాటు చేసి.. అందులో 635 కిలోల ఎండు గంజాయిని ప్యాకెట్ల రూపం లో చేసి అక్రమ రవాణా చేస్తుండగా పోలీసులు పట్టుకున్నారు. ఇద్దరు డ్రైవర్లను, ఒక క్లీనర్‌ను అదుపులోనికి తీసుకున్నారు. ఈ గంజాయిని పట్టుకోవడంలో కీలకంగా వ్యవహరించిన ఇన్‌స్పెక్టర్ మహేష్ గౌడ్, పీసీ ఇస్మాయిల్, శంకర్, పోలీస్ సిబ్బందిని జిల్లా ఎస్పీ ప్రత్యేకంగా అభినందించారు.





27న కేసీఆర్ సభ

- భారీ జనసమీకరణకు ఏర్పాట్లు
- జగ్గారెడ్డి అభివృద్ధి నిరోధి
- బీఆర్ఎస్ నేతలు ఎర్రోళ్ల శ్రీనివాస్, కాసాల బుచ్చిరెడ్డి

నవతెలంగాణ-మెదక్ ప్రాంతీయ ప్రతినిధి

సంగారెడ్డి బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి చింత ప్రభాకర్ గెలుపు కోసం ఈ నెల 27న నిర్వహించే ప్రజా ఆశీర్వాద సభకు సీఎం కేసీఆర్ హాజరవుతున్నందున బీఆర్ఎస్ శ్రేణులు భారీ సంఖ్యలో తరలిరావాలని వైద్య ఆరోగ్య అభి వృద్ధి సంస్థ చైర్మన్ ఎర్రోళ్ల శ్రీనివాస్, సీడీసీ చైర్మన్ కాసర్ల బుచ్చిరెడ్డి మిగతా 2లో

ప్రచారానికి మరింత పదును పెట్టండి

గజ్వేల్ నేతలతో మంత్రి



నవతెలంగాణ-గజ్వేల్

ఎన్నికల పోలింగ్ సమీపిస్తున్న నేపథ్యంలో గజ్వేల్ నియోజకవర్గంలో ప్రచారానికి మరింత పదును పెట్టాలని రాష్ట్ర మంత్రి హరీశ్‌రావు గజ్వేల్ నియోజకవర్గ ముఖ్య నేతలకు దిశా నిర్దేశం చేశారు. శనివారం ఉదయం నియోజ కవర్గ ముఖ్య నేతలతో ఆయన మాట్లాడారు. ఇప్పటికే క్షేత్రస్థాయిలో ప్రచారం నిర్వహించిన పార్టీ కార్యకర్తలు, నాయకులకు మరింతగా ఇంటింటికి వెళ్లి ప్రచారాన్ని ముమ్మరం చేయా లని సూచించారు. ఎమ్మెల్సీ డాక్టర్ యాదవ రెడ్డి, తెలంగాణ ఫారెస్ట్ చైర్మెన్ ఒంటేరు ప్రతాపరెడ్డి, మెదక్ జిల్లా పరిషత్ చైర్మన్ హేమలత శేఖర్ గౌడ్, గజ్వేల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ మాదాసు శ్రీనివాస్, డీసీసీబీ చైర్మన్ చిట్టి దేవేందర్ రెడ్డి, మున్సిపల్ మిగతా 2లో

వామపక్ష నాయకులను అసెంబ్లీకి పంపాలి

అందుకు సీపీఐ(ఎం) అభ్యర్థులకే ఓటు వేయాలి

- ఆ పార్టీ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు చుక్క రాములు
- పటాన్‌చెరు అభ్యర్థి మల్లికార్జున్‌కు మద్దతుగా గుమ్మడిదలలో బైక్ ర్యాలీ

నవతెలంగాణ-గుమ్మడిదల

రాష్ట్ర వ్యాప్తంగా జరుగుతున్న ఎన్నికల్లో ఎర్రజెండా వామపక్ష నాయకులకు ఓట్లు వేసి అసెంబ్లీకి పంపించాలని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు చుక్క రాములు పిలుపు నిచ్చారు. శనివారం గుమ్మడిదల మండల కేంద్ర ంలోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్, భగత్‌సింగ్, కామ్రేడ్ విఠల్‌రెడ్డి విగ్రహాలకు పూలమాలలు వేసి.. అనంతరం బైక్ ర్యాలీని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రస్తుత పరిస్థితుల్లో కార్మికుల, కర్షకుల సమస్యలపై ఎప్పటికప్పుడు అసెంబ్లీలో గలమెత్త డానికి సీపీఐ(ఎం) పటాన్చెరువు నియోజ కవర్గ అభ్యర్థి మల్లికార్జు న్‌ను గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. మండలంలోని గ్రామాల్లో అనేక సమ స్యలు పేరుకుపో యాయని.. ప్రసు ్త ఎమ్మెల్యే కేవలం ఆర్థికంగా బలపడడం కోసమే తాను ఎంతో అభివృద్ధి చేశానని మేకపోతు గాంబీర్యం ప్రదర్శిస్తున్నారని విమర్శించారు. అందుకే ప్రజల సమస్యలు ఎప్పటికప్పుడు తమ సమస్య లుగా గుర్తించి.. ప్రజల పక్షాన నిలబడే ఎర్రజ ెండానే ప్రజలు గెలిపించుకోవాలన్నారు. అంద ుకు సుత్తి కొడవలి సుక్క గుర్తుకు ఓటేసి మల్లి





కార్జున్‌ను గెలిపించాలన్నారు. కాగా కార్మికులు ఎర్రజెండా శ్రేయోభిలాషులు కలిసి గుమ్మడిదల గ్రామం నుంచి అన్నారం వరకు బైక్ ర్యాలీని నిర్వహించారు. కార్యక్రమ ంలో సీపీఐ(ఎం) నాయకులు మల్లేశం, మహేం దర్ రెడ్డి, కడారి నాగరాజు, దాసు, వెంకటేశం, శ్రీధర్, రమేష్, సాయిలు, శుఖుర్, గోపాల్, మధు, జగన్ ఎర్రజెండా పార్టీ శ్రేయోభిలాషులు కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

ప్రచారానికి మరింత పదును పెట్టండి

(మొదటిపేజీ తరువాయి)

చైర్మన్లు రాజమౌళి, రాఘవేంద్ర గౌడ్‌తో పాటు ముఖ్య నాయకులకు మంత్రి పలు సూచనలు చేశారు. నియోజకవర్గంలో జరిగిన అభివృద్ధి ప్రతి ఇంటికి వివరించాలని, ప్రతీ ఇంట్లో తెలంగాణ ప్రభుత్వం పథకం ఉందని అది అడిగి తెలుసుకుని ముందుకు వెళ్లాలన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో మూడోసారి బీఆర్ఎస్ ఏర్పడుతుందని ప్రజలకు తెల్పాలన్నారు. కాంగ్రెస్ వస్తే కరెంటు ఉండదని, బిజెపి వస్తే బోరు మోటార్లకు మీటర్లు బిగిస్తారని రైతులకు అర్థం అయ్యేలా చెప్పాలన్నారు. గజ్వేల్ నియోజకవర్గంలో ఉమ్మడి ఏడు మండలాల్లో ప్రచారం క్షేత్రస్థాయిలో జోరు అందుతుందని ఈ మూడు రోజులపాటు మరింత పదును పెట్టాలని మంత్రి సూచించారు. బీజేపీ, కాంగ్రెస్‌లు గజ్వేల్ నియోజకవర్గంలో చేసింది ఏమీ లేదని వివరించాలన్నారు. పార్టీ కార్యకర్తలు నాయకులు ప్రజాప్రతినిధులు సైనికులుగా పనిచేయాలన్నారు. పోలింగ్ రోజు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. గజ్వేల్‌లో కేసీఆర్‌కు లక్ష మెజార్టీ ఇవ్వాలని ప్రజలను కోరాలన్నారు.



ప్రతి ఒక్కరికీ పోస్టల్ బ్యాలెట్ కల్పించాలి

నవతెలంగాణ-మెదక్

ప్రతి ఒక్కరికీ పోస్టల్ బ్యాలెట్ కల్పించాలని ఉపాధ్యాయ సంఘాల నాయకులు కోరారు. శనివారం మెదక్ ఎన్నికల రిటర్నిం గ్ అధికారి కార్యాలయం వద్ద పోస్టల్ బ్యాలెట్ కోసం ఉపాధ్యాయులు ఆందోళన నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. ఆందోల్, నర్సాపూర్, నారాయణఖేడ్ పరిధిలో ఎన్నికల విధులు ఉన్న వారికి ప్రతి ఒక్కరికీ పోస్టల్ బ్యాలెట్ కల్పించాలని డిమాండ్ చేశారు. అన్ని నియోజకవర్గాల్లో విధులు నిర్వర్తిస్తున్న అందరికీ పోస్టల్ బ్యాలెట్ కల్పించాలన్నారు. ఎన్నికల విధుల్లోకి వెళ్తున్న మెదక్ నియోజకవర్గం పరిధిలో ఓట్లు కలిగిన ఉపాధ్యాయులకు ఎన్నికల సంఘం పోస్టల్ బ్యాలెట్ కల్పిస్తుంది. అయితే రెండవ విడత శిక్షణ జరిగిన నియోజకవర్గ కేంద్రాల వద్ద పోస్టల్ బ్యాలెట్ ఇవ్వాల్సి ఉండగా, కొంత మందికే పోస్టల్ బ్యాలెట్ ఇచ్చి మిగితా వారికి ఇవ్వకపోవడంతో ఉపాధ్యాయ సంఘాల ఆధ్వర్యంలో మెదక్ ఆర్డీవో కార్యాలయం వద్ద ఆందోళన చేపట్టారు. ఈ విషయంలో స్పందించిన మెదక్ ఎన్నికల రిటర్నింగ్ అధికారి అంబదాస్ రాజేశ్వర్ ప్రత్యేక అనుమతి పోస్టల్ బ్యాలెట్ అందని వారికి ఓటు వేసే అవకాశం కల్పించారు.

'ఆల్ ద బెస్ట్ గూడెం మహిపాల్ రెడ్డి'

- వాట్సాప్ గ్రూపుల్లో క్రికెటర్ కుల్దీప్‌యాదవ్, బాలీవుడ్ హీరో అర్జున్ కపూర్ వీడియో సందేశాలు చక్కర్లు

నవతెలంగాణ-జిన్నారం

ఈ అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ పటాన్‌చెరు ఎమ్మెల్యే అభ్యర్థి గూడెం మహిపాల్ రెడ్డి విజయాన్ని ఆకాంక్షిస్తూ ఇండియన్ క్రికెటర్ కుల్దీప్ యాదవ్, బాలీవుడ్ హీరో అర్జున్ కపూర్‌లు చేసిన వీడియో సందేశాలు వాట్సాప్ గ్రూపులో శనివారం తెగ చక్కర్లు కొట్టాయి. వేర్వేరుగా పంపించిన ఈ వీడియోల్లో..'మహిపాల్ రెడ్డి.. 100శాతం శ్రమతో విజయాన్ని సాధించాలి. జీవితంలో ఒత్తిడి ఉంటుంది. ఒత్తిడిని అధిగమిస్తే విజ యం సొంతమవుతుంది. ఆల్ ది బెస్ట్' అంటూ క్రికెటర్ కుల్దీప్ యాదవ్ వీడియో సందేశాన్ని పంపించారు. అలాగే బాలీవుడ్ హీరో అర్జున్ కపూర్ కూడా 'సక్సెస్ మీ సొంతం కావాలి' అంటూ మహిపాల్‌రెడ్డికి ఆల్ ది బెస్ట్ చెప్పినట్టుగా ఈ రెండు వీడియోలు వాట్సాప్ గ్రూపులో తెగ చక్కర్లు కొట్టాయి.



ఆత్మీయ సమ్మేళనాన్ని జయప్రదం చేయాలి

నవతెలంగాణ-న్యాల్‌కల్

జహీరాబాద్‌లోని పీవీఆర్ గార్డెన్‌లో రేపు ఉదయం 10 గంటలకు జరగనున్న లింగాయత్ సమాజ్ ఆత్మీయ సమ్మేళనం సమావేశానికి జహీరాబాద్ తాలుకా లింగాయత్ సమాజ్ అందరూ పెద్ద సంఖ్యలో తరలివచ్చి విజయవంతం చేయాలని లింగాయత్ సమాజ్ నాయకులు ఆర్.సుభాష్, సిద్దాపురం అరుణ్ పిలుపు నిచ్చారు. రేజింతల్ గ్రామంలో లింగాయత్ సమాజ్ పెద్దలతో శనివారం ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉల్లిగడ్డ బసవరాజు పాటిల్, సిద్ధన్న పాటిల్, ఉల్లిగడ్డ వెంకట్, శివరాజ్, సిద్ధు, సంతోష్ తదితరులు ఉన్నారు.

డీలా పడుతున్న హస్తం

మొదటిపేజీ తరువాయి

సంగారెడ్డి, సిద్దిపేట, మెదక్ జిల్లాల్లోని 11 అసెంబ్లీ స్థానాల్లో కాంగ్రెస్ అభ్యర్థులు ఏటికి ఎదురీదుతున్నారనే చెప్పాలి. బీఆర్ఎస్ దూకుడుకు తట్టుకోలేకపోతున్నారు. రాష్ట్ర వ్యాప్తంగా వీస్తున్న గాలి, ఆరు అభయ హస్తాల హామీల ప్రభావం తప్ప అభ్యర్థులుగా ఓటర్లను ఆకర్షించే విషయంలో వెనుకబడుతున్నారనే చర్చ ఉంది. కొందరు అభ్యర్థులేమో ప్రచారాన్నే వదిలేయగా ఇంకొందరేమో గెలిచినట్లు ఫీలవుతున్న పరిస్థితి ఉంది. గ్రౌండ్ రియాల్టీని గమనించకుండా పైపై ఆర్భాటాలతో సంతోషపడుతున్నారని కాంగ్రెస్ పార్టీ క్యాడరే చర్చించుకుంటుంది.

నర్సాపూర్, మెదక్‌లో కొత్త మొఖాలు

నర్సాపూర్, మెదక్ నియోజకవర్గాల్లో కాంగ్రెస్ అభ్యర్థులు కొత్త మొఖాలు కావడంతో క్యాడర్‌తో లింకుల్లేవు. పార్టీ కోసం పని చేసిన పాత వాళ్లను అభ్యర్థులు పెద్దగా పట్టించుకోవట్లేదంటున్నారు. నర్సాపూర్‌లో ఆవుల రాజిరెడ్డి ఢిల్లీ నేతల సిఫార్సులతో టికెట్ తెచ్చుకోవడంతో స్థానికంగా పార్టీ కోసం కష్టపడి పనిచేసిన నాయకులు కాంగ్రెస్‌ను వీడారు. గాలి అనిల్‌కుమార్ బీఆర్ఎస్‌లో చేరడంతో నర్సాపూర్‌లో కాంగ్రెస్ బలహీన పడింది. ఉన్న నాయకుల్ని సైతం ఆయన కలుపుకుపోవట్లేదంటున్నారు. ఎమ్మెల్యే గెలిచినట్లు ఫీలవుతూ మండల, గ్రామ స్థాయి నాయకుల ఫోన్ చేస్తే ఎత్తట్లేదంటున్నారు. రేవంత్ సభకు డబ్బులిచ్చి జనాల్ని తీసుకొచ్చినంత మాత్రాన ఓట్లు పడతాయా..? అని ఆ పార్టీ వాళ్లే అభిప్రాయ పడుతున్నారు. తమను పట్టించుకోవడంలేదంటూ పలువురు సీపీఐ నాయకులు అభ్యర్థి రాజిరెడ్డి ఇంటికెళ్లి నిరసన వ్యక్తం చేశారు. మద్యం, డబ్బులు పంచితే ఓట్లు పడతాయంటూ ఓవర్ కాన్ఫిడెన్స్‌తో ఉన్నట్లు ఆ పార్టీ వాళ్లే చెబుతున్నారు. మెదక్‌లోనూ మైనంపల్లి రోహిత్ ఆర్నెళ్ల ముందే నియోజవకర్గానికొచ్చారు. బీఆర్ఎస్ నుంచి చివరి క్షణాల్లో టికెట్ కోసం కాంగ్రెస్ కండువా కప్పుకున్నారు. కోట్లు గుమ్మరిస్తారనే ప్రచారం సాగింది. 20 రోజులవుతున్నా క్యాడర్, లీడర్లకు పైసా ఇవ్వకపోవడంతో వాళ్లంతా పట్టీపట్టు ఉంటున్నారు. బీఆర్ఎస్ అభ్యర్థి పిలవట్లేదనే ఉద్దేశంతోనే కాంగ్రెస్‌లోనే ఉండిపోతున్నారు. పైగా పాత కాంగ్రెస్ వాళ్లంతా బీఆర్ఎస్ వైపు వెళ్లారు. ముఖ్యమైన నాయకులు, క్యాడర్ కాంగ్రెస్‌ను వీడడడంతో మైనంపల్లి రోహిత్ వెంట ఎవరూ ఉండట్లేదు. ఆయనకు నచ్చిన వాళ్లకు తప్ప మిగతా వాళ్లను పట్టించుకోవడంలేదంటున్నారు. రోజు రోజుకూ గ్రాఫ్ పడిపోతుందనే చెప్పాలి.

నాన్‌లోకల్ అభ్యర్థులకు సహాయ నిరాకణ

హుస్నాబాద్‌లో పొన్నం ప్రభాకర్, జహీరాబాద్‌లో చంద్రశేఖర్ ఇద్దరూ నాన్‌లోకల్ కావడంతో స్థానిక కాంగ్రెస్ నాయకత్వం సహాయ నిరాకరణ చేస్తుంది. హుస్నాబాద్‌లో మాజీ ఎమ్మెల్యే గ్రూపు అంటీ అంటనట్లు ఉంటుంది. ప్రియాంక సభకు జనం పెద్దగా రాలేదు. ఆమె ప్రసంగం పూర్తవ్వకముందే జనం వెళ్లిపోవడంతో ఖాళీ కుర్చీలు దర్శనమిచ్చాయి. నియోజకవర్గ కేంద్రంలో అభ్యర్థి అందుబాటులో ఉండకపోవడంతో స్థానికుడు కాడనే అభిప్రాయం బలపడుతోంది. జహీరాబాద్‌లోనూ చంద్రశేఖర్ సీనియర్లు, పాత నాయకుల్ని పట్టించుకోవట్లేదంటున్నారు. కేసీఆర్ సభ తర్వాత చంద్రశేఖర్ గ్రాఫ్ పడిపోయిందంటున్నారు. పార్టీ క్యాడర్‌ను పట్టించుకోకపోవడం, డబ్బుల విషయంలో నమ్మకపోవడంతో ఆ పార్టీ వాళ్లే అసంతృప్తిని వ్యక్తం చేస్తున్నారు. చంద్రశేఖర్ గెలిచినా బీఆర్ఎస్, లేదంటే బీజేపీ వైపు వెళ్తారనే ప్రచారముంది. అది కాస్త కాంగ్రెస్ క్యాడర్‌లో అనుమానాల్ని పెంచుతోంది.

ఎదురీదుతున్న సీనియర్లు

అందోల్‌లో దామోదర్ రాజనర్సింహ, సంగారెడ్డిలో జగ్గారెడ్డి, పటాన్‌చెరులో కాట శ్రీనివాస్, నారాయణఖేడ్‌లో సంజీవరెడ్డి ఎదురీదుతున్నారు. బీఆర్ఎస్ అభ్యర్థులకు గట్టి పోటీ ఇచ్చి గెలిచే పరిస్థితి లేదనే చర్చ ఉంది. అందోల్‌లో దామోదర్ రాజనర్సింహ నేరుగా కింది స్థాయి నాయకులకు కలవడనే విమర్శ ఉంది. ప్రజలు, కార్యకర్తలు మధ్య వర్తులను ఆశ్రయించాల్సి వస్తుందంటున్నారు. రెండు పర్యాయాలు ఓడిపోవడం, అధికారంలో ఉన్నప్పుడు నియోజకవర్గం అభివృద్ధి ఓ సిద్దిపేట, సిరిసిల్ల మాదిరి చేయలేకపోయారనే విమర్శ ఉంది. నాన్‌లోకల్ సమస్యను కూడా ఎదుర్కొంటున్నారు. సంగారెడ్డిలో జగ్గారెడ్డి సైతం బీఆర్ఎస్‌తో ఎదురీదుతున్నారు. ఐదేళ్లు ఎమ్మెల్యేగా ఉండి ఏమీ చేయలేదనే విమర్శ ఉంది. గత ఎన్నికల్లో చెప్పిన 40 వేల ఇళ్ల స్థలాల పంపిణీ, గల్లీకో ఏటీఎం సెంటర్, ఇంటికో కార్డు, అదనంగా రూ.500 పింఛన్ వంటి హామీలేవీ అమలు చేయదని ప్రజలు చర్చించుకుంటున్నారు. ఖర్గే సభకు పెద్దగా జనం రాలేదు. రాహుల్ గాంధీ సభకు కూడా జన సమీకరణ ఆశించిన మేరకు జరుగుద్దా లేదా అనే అనుమానముంది. పటాన్‌చెరులో కాట శ్రీనివాస్‌కు నాటకీయ పక్కీలో బిఫాం వచ్చింది. సానుభూతి పవనాలపై పెట్టుకున్న ఆశలు నెరవేరే పరిస్థితి కనిపించట్లేదు. నారాయణఖేడ్‌లో సంజీవరెడ్డికి సురేష్ షేట్కర్ గ్రూపు ఏ మేరకు సహకరిస్తుందో చూడాలి. ఈ రెండు గ్రూపు ల మధ్య ఉన్న రెండు తరాల వైరం అంత ఇజీగా మర్చి పోయేది కాదంటున్నారు. జనగాం అభ్యర్థి కొమ్మూరి ప్రతాపరెడ్డి సైతం బీఆర్ఎస్ జోష్‌ను తట్టుకోలేకపోతున్నారు.

ప్రచారంలో వెనకంజ

సిద్దిపేట, గజ్వేల్ అభ్యర్థుల ప్రచారమే కనిపించట్లేదనే చర్చ ఉంది. గజ్వేల్‌లో మాజీ ఎమ్మెల్యే తూకుంట నర్సారెడ్డి మొక్కుబడిగా ప్రచారం చేస్తున్నారు. సీఎం కేసీఆర్ తరపున బీఆర్ఎస్ నాయకుల ప్రచారం ముందు కాంగ్రెస్ చతికిల పడింది. పైగా బీజేపీ అభ్యర్థి ఈటెల రాజేందర్ నాన్‌లోకల్ అయినా ఏదో ప్రయత్నం చేస్తున్నారు. మోడీతో సభ పెట్టించకున్నారు. కాంగ్రెస్ అభ్యర్థి ప్రచారం కోసం రేవంత్ వచ్చినా ఆ జోష్ కనిపించట్లేదనే చెప్పాలి. ఇక సిద్దిపేటలో హరీష్‌రావు లక్ష మెజార్టీ రికార్డును బద్దలు కొట్టేలా ప్రచారం చేయాల్సిన కాంగ్రెస్ అభ్యర్థుల డీల పడిపోయారు. మొక్కుబడిగా తిరగడం తప్ప హరికృష్ణ ప్రచారం పెద్దగా కనిపించట్లేదు. అసలు అభ్యర్థి పోటీలో ఉన్నారా..? అనే సందేహం కల్గే పరిస్థితి ఉంది.

27న కేసీఆర్ సభ

(మొదటిపేజీ తరువాయి)

అన్నారు. శనివారం చింత్ర ప్రభాకర్ క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో బుచ్చిరెడ్డి మాట్లాడారు. స్థానిక తారా కళాశాల మైదానంలో సీఎం కేసీఆర్ సభ ఏర్పాట్లను ఎర్రోళ్ల శ్రీనివాస్ పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లా డుతూ సీఎం కేసీఆర్ సభకు నియోజకవర్గ వ్యాప్తంగా వేలాది మంది బీఆర్ఎస్ కార్యకర్తలు, అభిమానులు, నాయకులు, మహిళలు, రైతులు, యువకులు, కార్మికులు పెద్ద సంఖ్యలో పాల్గొనాలని కోరారు. బీఆర్ఎస్ అభ్యర్థి చింత ప్రభాకర్ గెలిస్తే సంగారెడ్డి వరకు మెట్రోలైన్ విస్తరణ జరుగుతుందన్నారు. నిరుద్యోగులకు ఉపాధి కల్పించేందుకు సంగారెడ్డిలో ఐటీ హబ్ ఏర్పాటు చేస్తామని కేటీఆర్ హామీ ఇచ్చారన్నారు. నియోజకవర్గంలో ఇంటిగ్రేటెడ్ మార్కెట్లు, ఆడిటోరియాలు, పార్కులు, రింగ్‌రోడ్డు, సదాశివపేట, సంగారెడ్డి మున్సిపాలిటీల అభివృద్ధి చేస్తామని తెలిపారు. సంగారెడ్డిలో అభివృద్ధి కుంటుపడడానికి స్థానికఎమ్మెల్యేగా ఉన్న జగ్గారెడ్డే కారణమన్నారు. జగ్గారెడ్డి అభివృద్ధి నిరోధకుడుగా మిగిలాడని విమర్శించారు. ఐదేళ్లు ఎమ్మెల్యేగా ఉండి ఏనాడూ నియోజకవర్గ ప్రజలకు అందుబాటులో లేడన్నారు. ఎన్నికలు రాగానే ఏదో ఒక సెంటిమెంట్‌ను రగిల్చి ప్రజల్ని మోసం చేయడం ఆయనకు అలవాటైందన్నారు. ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి జగ్గారెడ్డిని చిత్తుగా ఓడించేందుకు జనం సిద్ధంగా ఉన్నారని పేర్కొన్నారు. చింత ప్రభాకర్‌కు నియోజకవర్గ ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారన్నారు. రాష్ట్ర ప్రభుత్వం చేసిన అభివృద్ధి, అందించిన సంక్షేమ పథకాల వల్ల తెలంగాణ ప్రజల తరసరి ఆదాయం పెరిగిందన్నారు. రైతులకు రైతు బంధు డబ్బులు వేయకుండా కాంగ్రెస్ నాయకులు అడ్డుకున్నారన్నారు. బీఆర్ఎస్ నాయకులు న్యాయ పోరాటం చేసిన ఫలితంగానే కోర్టు, ఎన్నికల కమిషన్ రైతు బంధు విషయంలో రైతుల పక్షాన నిర్ణయం తీసుకున్నాయన్నారు. రెండు రోజుల్లో రైతుల ఖాతాల్లో డబ్బులు జమ అవుతాయన్నారు. కర్ణాటకలో కాంగ్రెస్ ఇచ్చిన హామీలేవీ అమలు కావడంలేదన్నారు. తెలంగాణలోనూ కాంగ్రెస్ అవే అసత్యాలను ప్రచారం చేస్తుందన్నారు. వీరితో పాటు నాయకులు దేశ్‌పాండే నరహరిరెడ్డి, మల్లగౌడ్, అఖీం, విజయేందర్‌రెడ్డి ఉన్నారు.

రూ.3.20 కోట్ల విలువ గల మద్యం పట్టివేత

నవతెలంగాణ-సిద్దిపేట కలెక్టరేట్



జిల్లా వ్యాప్తంగా ఇప్పటి వరకు రూ.3.20 కోట్ల విలువ గల మద్యాన్ని చెక్‌పోస్టల వద్ద పట్టుకుని సీజ్ చేసినట్టు జిల్లా కలెక్టర్, ఎన్నికల అధికారి ప్రశాంత్ జీవన్ పాటిల్ తెలిపారు. జిల్లా సమీకృత కలెక్టర్ కార్యాలయ ంలో శనివారం ఆయన మాట్లాడుతూ.. శాసనసభ ఎన్నికలు-2023 సందర్భంగా జిల్లా వ్యాప్త ంగా ఏర్పాటు చేసిన చెక్‌పోస్టలలో నేటి వరకు దాదాపు రూ.3.20 కోట్ల విలువైన రెండున్నర లక్షల లీటర్ల అక్రమ మద్యం, రూ.2.12 కోట్ల నగదు, 13.7 కిలోల వెండి, 300 కిలోల గంజాయిని పట్టుకొని సీజ్ చేసినట్టు తెలిపారు. ఎన్ని కల పోలింగ్ దగ్గర పడుతున్నందున నగదు, లిక్కర్ ఇతర వస్తువులు అక్రమంగా తరలించకుండా జిల్లాలోని అన్ని చెక్ పోస్టులు వద్ద సిబ్బందిని మరింత అప్రమత్తం చేసి ప్రత్యేక నిఘా పెట్టినట్టు చెప్పారు.

కవ్వింపు చర్యలకు పాల్పడొద్దు

నవతెలంగాణ-జోగిపేట

బీఆర్ఎస్, కాంగ్రెస్ నాయకులు కవ్వింపు చర్యలకు పాల్పడితే ఊరుకునేది లేదని బీఎస్పీ అభ్యర్థి ముప్పారం ప్రకాశం అన్నారు. డాకూర్ గ్రామంలో బీఆర్ఎస్, కాంగ్రెస్, బీఎస్పీ పార్టీలు ఒకేసారి ఒకే చోట ప్రచారాలు చేసుకుంటున్నా సమయంలో శనివారం కొద్దిసేపు ఉద్రిక్త వాతావరణం చోటుచేసుకుంది. ముందుగా కాంగ్రెస్, బీఆర్ఎస్ నాయకులు పోటాపోటీ నినాదాలు చేసుకోవడంతో ఘర్షణ వాతావరణం నెలకొన్నది. ఈ క్రమంలో పోలీసులు ఇరుపక్షాలను శాంతింపచేయడానికి ప్రయత్నం చేసినా ఫలితం లేకుండా పోయింది. ఈ క్రమంలో పక్క గ్రామాల్లో ఎన్నికల ప్రచారాన్ని పూర్తి చేసుకొని డాకుర్‌లో ఉన్న తన సొంత ఇంటికి బయలుదేరిన ముప్పారం ప్రకాశం.. గ్రామంలో జరుగుతున్న ఆందోళన తెలుసుకొని ఇరుపక్షాలను శాంతింపజేయడానికి ప్రయత్నించారు. ఇరు ప్రచార రథల మైక్ సౌండ్లను కొంతసేపు బంద్ చేయించారు. ఇరు పార్టీల నాయకులను ఉద్దేశించి



ఆయన మాట్లాడుతూ.. ఇతరులకు ఇబ్బందులు పెట్టకుండా ఎన్నికల ప్రచారాలను చేసుకోవాలని.. కవ్వింపు చర్యలకు పూనుకోవడం సరైనది కాదన్నారు. ఎన్నికలు అయిపోయిన తర్వాత ప్రజలందరూ కలిసిమెలిసి జీవించాల్సిందేనని హితవు పలికారు.



పాఠశాలల్లో ఓటుపై అవగాహన

నవతెలంగాణ-మునిపల్లి

మండలంలోని పలు పాఠశాలల్లో విద్యార్థులకు ఓటు పై అవగాహనా కార్యక్రమాన్ని శనివారం నిర్వహించారు. మల్లారెడ్డిపేట, అల్లాపూర్ ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు మాక్ పోల్ నిర్వహించారు. అందులో భాగంగా ఓటింగ్ విధానం, ఈవీఎం పనితీరు, ప్రజాస్వామ్యంలో ఓటు గొప్పతనం వంటి అంశాలను విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు ప్రవీణ్ కుమార్, నీలి లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

పోస్టల్ బ్యాలెట్‌ను వినియోగించుకోవాలి

- జిల్లా కలెక్టర్ రాజర్షి షా

నవతెలంగాణ-మెదక్

జిల్లాలోని ఉద్యోగులందరూ విధిగా పోస్టల్ బ్యాలెట్లు వినియోగించుకోవాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ రాజర్షి షా పేర్కొన్నారు. శనివారం జిల్లా కేంద్రంలోని టీఎన్జీవో భవన్లో ఆ సంఘం ఆధ్వర్యంలో కర్మచారి కళ్యాణ్ మిషన్ పేరుతో ఉద్యోగుల ఓటు హక్కు అవగాహన సంక్షేమ సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఫార్మ్ 12 అప్లై చేసి పోస్టల్ బ్యాలెట్లు రానివారు తమ దృష్టికి తీసుకురావాలని, ఎన్నికల విధులలో ఉన్న ప్రతి ఒక్క ఉద్యోగి తమ ఓటు హక్కును పోస్టల్ బ్యాలెట్ ద్వారా వినియోగించుకోవాలన్నారు. పంచాయతీ కార్యదర్శులు ఎన్నికల్లో విధులు నిర్వర్తించే చోటనే, ఓటు హక్కు వినియోగించుకునే అవకాశం కల్పించినట్లు తెలిపారు. అదేవిధంగా బహిరంగ ప్రదేశాలలో ఉద్యోగులు జాగ్రత్తగా వ్యవహరించాలని తెలిపారు. అనంతరం ఆ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మారం జగదీశ్వర్ మాట్లాడుతూ ఉద్యోగులు క్రమం తప్పకుండా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలన్నారు. శత శాతం ఉద్యోగులు ఓటింగ్‌లో పాల్గొనాలని, తద్వారా సమాజంలో మంచి నాయకుడిని ఎన్నుకునే అవకాశం దక్కుతుందన్నారు. అనంతరం టీఎన్జీవో మెదక్ జిల్లా అధ్యక్షులు దొంత నరేందర్ మాట్లాడుతూ ఎన్నికల విధుల్లో ఉన్న ఉద్యోగులు ఏదైనా ఇబ్బంది తలెత్తితే తమ దృష్టికి తీసుకురావాలని తద్వారా తాము జిల్లా ఎన్నికల అధికారి దృష్టికి తీసుకొని సమస్యలు పరిష్కరిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు వెంకటేశ్వర్లు, కోశాధికారి



శ్రీనివాసరావు, జిల్లా కార్యదర్శి మినికి రాజ్ కుమార్, రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు గాండ్ల అనురాధ, జిల్లా ఉపాధ్యక్షులు మంగ మనోహర్, ఫణి రాజ్, ఎండి ఇక్బాల్ పాషా, ఫజలుద్దీన్, సంయుక్త కార్యదర్శులు శంకర్, రాధా కార్యాలయ కార్యదర్శి రఘునాథరావు, కార్యనిర్వాహక కార్యదర్శి చిరంజీవచార్యులు, ప్రచార కార్యదర్శి నర్సింలు, కార్యవర్గ సభ్యులు లీల, విష్ణువర్ధన్ రెడ్డి, కిరణ్ కుమార్ మెదక్ యూనిట్ అధ్యక్ష కార్యదర్శులు శివాజీ, రామా గౌడ్ పాల్గొన్నారు.

డ్రోన్ కెమెరాల నిషేధం



నవతెలంగాణ-మెదక్

మెదక్ జిల్లా వ్యాప్తంగా ఆకాశంలో ఎగిరే రిమోట్ కంట్రోల్ డ్రోన్‌లను ప్రధాని మోడీ పర్యటన సందర్భంగా నిషేదిస్తున్నట్లు జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ రాజర్షి షా తెలిపారు. 26న ప్రధాని నరేంద్ర మోడి బహిరంగ సభను మెదక్ జిల్లా తూప్రాన్ పట్టణంలోని నర్సాపూర్ మార్గంలోని బ్రాహ్మణపల్లి గ్రామం రైల్వే గేట్ వద్ద గల ఓపెన్ గ్రాండ్ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ నేపథ్యంలో జిల్లా వ్యాప్తంగా 26 వరకు ఆకాశంలో ఎగిరే రిమోట్ కంట్రోల్ డ్రోన్‌లను నిషేదిస్తున్నామని పేర్కొన్నారు.

కారు తనిఖీ చేసిన పోలీసులు



నవతెలంగాణ-చేగుంట

మండలంలోని బోనాల గ్రామంలోని కూడలి వద్ద ఏర్పాటు చెక్ పోస్ట్‌లో శనివారం స్టాటిక్ సర్వేలెన్స్ టీం సభ్యులు, మెదక్ జిల్లా బీఆర్ఎస్ గోల్కొండ కిషన్ రావు దేశముఖ్ ఇనోవా క్రిష్ట కారును అధికారులు తనిఖీ చేశారు. పోలీసు అధికారులు ప్రతి ఒక్క వాహనాన్ని తనిఖీ చేశారు. ఇప్పటివరకు ఎలాంటి డబ్బులుగానీ, గిఫ్టులుగాని పట్టుబడలేదని అదికారులు, తెలిపారు. హెడ్‌కానిస్టేబుల్స్ సత్తయ్య, శ్రీనివాస్, కానిస్టేబుల్స్ సానా వెంకటేష్, వెంకట నాయుడు, నార్సింగి మండల వ్యవసాయ అధికారి యాదగిరి, ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ శశిధర్, బోనాల జెడ్పీహెచ్ఎస్ హెడ్మాస్టర్ శ్రీని వాసరావులు, మెజిస్ట్రేట్‌లుగా వ్యవహరిస్తున్నారు.

నీలిరంగు జెండా ఎగరడం ఖాయం



నవతెలంగాణ-నర్సాపూర్

రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో అత్యధిక మెజార్టీతో గెలిచి నర్సాపూర్ నియోజకవర్గ గడ్డపై నీలి రంగు జెండా ఎగరడం ఖాయమని బిఎస్పి ఎమ్మెల్యే అభ్యర్థి కుతాడి నర్సింలు అన్నారు. శనివారం నర్సాపూర్ పట్టణంలోని బీఎస్పీ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ నియోజకవర్గానికి గత పాలకులు చేసిన అభివృద్ధి ఎక్కడ కనిపించడం లేదని నర్సాపూర్ నియోజకవర్గలో జరిగినా అభివృద్ధి చాలా అధ్వానంగా ఉందని బిఆర్ఎస్ ప్రజలను మోసం చేస్తూ భయభ్రాంతులకు గురి చేస్తున్నారన్నారు. బహుజన సమాజ్ నిరుద్యోగ సమస్యలపై పోరాడి నిలబడుతు ందని ఆయన గుర్తుచేశారు. బీఎస్పీని గెలిపి ంచాలని ఆయన ప్రజలను కోరారు. బీఎస్పీ జిల్లా ఆర్గనైజింగ్ కార్యదర్శి సారా రవి గౌడ్, శాంత కుమార్, జనార్దన్ గౌడ్, నర్సింలు, అభిలాష్, నాగేష్, శ్రీధర్, గల్లా వంశీ ఉన్నారు.

60 ఏళ్ల కాంగ్రెస్ హయాంలో చేసిందేమీ లేదు

నవతెలంగాణ-చేగుంట

60 ఏళ్లు పాలించిన కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో చేసిందేమీ లేదని దుబ్బాక నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి కొత్త ప్రభాకర్ రెడ్డి తనయుడు పృథ్వీ కృష్ణారెడ్డి, మాజీ ఎమ్మెల్సీ ఫారుక్ హుస్సేన్‌లు తెలిపారు. మండలంలోని కసాన్పల్లి, పోతిన్ పల్లి, చెట్ల తిమ్మాయపల్లి, పులిగుట్ట తండా, చందాయిపేట, మక్క రాజుపేట, వడియారం, పోతన శెట్టిపల్లి, పెద్ద శివనూరు, చిన్న శివనూరులో శనివారం కార్యకర్తలతో కలిసి ప్రచారాన్ని నిర్వహించారు. ప్రతి గ్రామంలో మహిళలు బతుకమ్మ , బోనాలు, డప్పు చప్పులతో ఆహ్వానం పలికారు. కాంగ్రెస్ హాయాంలో తాగు నీళ్లకు ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొన్నామని, ఇప్పుడు కేసీఆర్ మిషన్ భగీరథ ద్వారా ఇంటింటికి నీళ్లను ఇస్తున్నారన్నారు. కేసీఆర్ అనేక సంక్షే మ పథకా లు ప్రవేశపెట్టి, ఆ ఫలాలు ప్రతి ఇంటికి చేరేలా కృషి చేస్తున్నారన్నారు. కాంగ్రెస్ పాలనలో కరెంటు కోతలు చాలా ఉండేవని, కెసిఆర్ వచ్చిన తర్వాత రైతులకు 24 గంటల ఉచిత కరెంటు, రైతుబంధు రైతు బీమా ఇస్తున్నారన్నారు. మూడోసారి ముచ్చటగా



ముఖ్యమంత్రి కేసీఆర్ అవుతు న్నారన్నారు. ప్ర జలందరూ ప్రభా కర్ రెడ్డి చేసిన సేవలను గుర్తిం చి ఓటు వేసి గెలిపించాలని కోరారు. దుబ్బాకలో గులాబీ జెండా ఎగిరేలా పజలందరూ ఆశీర్వదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ మాసుల శ్రీనివాస్, జడ్పిటిసి శ్రీనివాస్, సీనియర్ నాయకులు రంగయ్య గారి రాజిరెడ్డి, నాయిని రాజగోపాల్, ఎంపిటిసి హాలియా నాయక్, కోఆప్షన్ సభ్యులు ఆలీ, సర్పంచులు సంతోష సిద్ది రెడ్డి, బుడ్డ స్వర్ణలత భాగ్యరాజ్, కుమ్మరి శీను, నెల్లూరు, వడ్డేపల్లి తిరుమల నర్సింలు, ఎంపీటీసీ బక్కి లక్ష్మీ రమేష్, కొఠారి అశోక్, మోహన్ రాథోడ్, నాయకులు సుభాష్ రెడ్డి, జీవన్ రెడ్డి, జిల్లా సీనియర్ నాయకులు గోల్కొండ కిషన్ రావు దేశ్ముఖ, గ్రామ అధ్యక్షుడు సురేష్ తదితరులు పాల్గొన్నారు.

ఆడబిడ్డగా అడుగుతున్న ఆలోచించి ఓటేయాలి

- బీఆర్ఎస్ అభ్యర్థి పద్మాదేవేందర్ రెడ్డి

నవతెలంగాణ-హవేలీ ఘనపూర్

ఆడబిడ్డగా అడుగుతున్న, అభివృద్ధి కావాలా, అరాచకాలు కావాలా ఆలోచించి ఓటేయాలని బిఆర్ఎస్ మెదక్ నియోజకవర్గ అభ్యర్థి పద్మా దేవేందర్ రెడ్డి అన్నారు. శనివారం మండలంలోని హవేలీ ఘనపూర్, చౌట్లపల్లి, బోగడ భూపతిపూర్ గ్రామాలలో బీఆర్ఎస్ అభ్యర్థి పద్మాదేవేందర్ రెడ్డి ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామాల్లో ప్రచారం చేయడానికి వెళ్తే కొట్లాటలు తీసుకొచ్చే నీచమైన సంస్కృతి మంచిది కాదన్నారు. పది సంవత్సరాల నుండి ప్రశాంతంగా ఉన్నటువంటి మెదక్ నియోజకవర్గంలోకి ఎవరు వస్తే గొడవలు అవుతున్నాయో ప్రజలు గమనించాలని కోరారు. ఒక పార్టీ మీటింగ్ జరిగినప్పుడు మిగతా పార్టీ వాళ్ళు అడ్డు పడటం సరికాదన్నారు.పోలీస్ స్టేషన్‌లో కేసులు లేకుండా పది సంవత్సరాల నుంచి మెదక్ నియోజకవర్గం ప్రశాంతంగా ఉందన్నారు. పది సంవత్సరాలు బీఆర్ఎస్ ప్రభుత్వం అన్ని వర్గాల ప్రజలకు అనేక సంక్షేమ కార్యక్రమాలు చేపట్టినట్లు వివరించారు.మైనం పల్లి హనుమంతు రావు ఐదు సంవత్సరాల పరిపాలనలో ప్రజలు నీళ్ల కోసం అరిగోసపడ్డారాని, అప్పుడు బోర్లు వేయడం



గుర్తుకు రాలేదా అని ప్రశ్నించారు. ఆడబిడ్డల కోసం ముఖ్యమంత్రి కేసీఆర్ ఇంటింటికి నీటిని అందించారని అన్నారు. గ్రామాల్లో నీటి ఎద్దడి తీరిన తర్వాత ఎన్నికల్లో లబ్ధి పొందేందుకు బోర్లు వేయించడం విడ్డూరంగా ఉందన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే రాష్ట్రంలో కరెంటు, మంచి నీళ్ళు, రైతు బందు బంద్ అవుతాయని ప్రజలు ఆలోచించి ఓటు వేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జడ్పీ వైస్ చైర్ పర్సన్ లావణ్య రెడ్డి, ఎంపీపీ శేరి నారాయణరెడ్డి, పార్టీ మండల అధ్యక్షుడు అంజా గౌడ్ శ్రీనివాస్ రెడ్డి, జిల్లా ఎంపిటిసిల ఫోరం అధ్యక్షుడు కసిరెడ్డి మాణిక్య రెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ సాప సాయిలు, ఎంపీటీసీలు మంగ్యా నాయక్, జ్యోతి సిద్ది రెడ్డి, సర్పంచులు మంద శ్రీహరి, భాగ్యలక్ష్మి శ్రీనివాస్ రేణుక రమేష్, లడికి పుల్ సింగ్, లక్ష్మి శంకరయ్య, పార్టీ మండల నాయకులు మేకల సాయిలు, గణపతి, రామచంద్ర రెడ్డి,ఖాలేద్, నరేందర్ రెడ్డి, మోహన్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

సీఎం కేసీఆర్‌తోనే తెలంగాణ రాష్ట్రాభివృద్ధి

- బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు గాలి అనిల్ కుమార్

నవతెలంగాణ- కొల్చారం

సీఎం కేసీఆర్‌తోనే తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి జరుగుతుందని బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు గాలి అనిల్ కుమార్ అన్నారు. శనివారం మండలంలోని రంగంపేట గ్రామంలో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు గాలి అనిల్ కుమార్ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. నర్సాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి వాకిటి సునీత లక్ష్మారెడ్డిని గెలిపించాలని కోరుతూ ఇంటింటికి వెళ్తూ ప్రభుత్వం ప్రవేశపెట్టిన అభివృద్ధి సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు. ముఖ్యమంత్రి కెసిఆర్ ద్వారానే తెలంగాణ రాష్ట్రం అభివృద్ధి చెందుతుందని ఆయన తెలిపారు. సునీత



లక్ష్మారెడ్డిని ఎమ్మెల్యేగా గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. మూడోసారి బీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి రావడం ఖాయమన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ బండి సుజాత రమేష్, సొసైటీ చైర్మన్ అరిగే రమేష్, కొమ్ముల రవింద గౌడ్, తలారి దుర్గేష్, కోనాపూర్ సంతోష్ రావు, సురేష్, గజిని వెంకట్ గౌడ్, దుర్గేష్ తదితరులు పాల్గొన్నారు.

నస్కల్‌లో బీఆర్ఎస్ ఇంటింటి ప్రచారం



నవతెలంగాణ-నిజాంపేట

మండల పరిధిలోని నస్కల్ గ్రామంలో బీఆర్ఎస్ నాయకులు శనివారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కేసీఆర్ ప్రభుత్వం అన్ని వర్గాల ప్రజలను ఆదరిస్తుందని బీఆర్ఎస్ నాయకులు ప్రజలకు వివరించారు. కళ్యాణ లక్ష్మి రైతు బంధు, రైతు బీమా, దళిత బంధు, షాదీ ముబారక్, బీసీ బందు లాంటి పథకాలను ప్రవేశపెట్టి దేశానికి ఆదర్శంగా నిలిచిందన్నారు. కాలేశ్వరం నీటితో చెరువులను నింపి రైతాంగానికి సాగు తాగునీరు అందిస్తున్నారన్నారు. 24 గంటల ఉచిత కరెంటుతో రైతులకు ఎంతో మేలు జరుగుతుందన్నారు. మెదక్ బిఆర్ఎస్ అభ్యర్థి పద్మ దేవేందర్ రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు వెంకటస్వామి గౌడ్, నగేష్, భాస్కర్ గౌడ్, మెట్టు సత్యం, లింగం, ఎల్లారెడ్డి, నాని, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు

సునీతమ్మకు ప్రజల ఆదరాభిమానాలు



నవతెలంగాణ-వెల్దుర్తి

నర్సాపూర్ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి సునితాలక్ష్మారెడ్డి శనివారం మండలంలో హస్తాల్పూర్, నెలూ ల్లరు, పెద్దాపూర్, వెల్దుర్తి తదితర గ్రామాల్లో ప్రచారం నిర్వహించారు. సునితాలక్ష్మారెడ్డికి అడుగడుగునా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా సునితా లక్ష్మారెడ్డి మాట్లాడుతూ ప్రజలు ఆలోచించి ఓటు వేయాలన్నారు. రాష్ట్రంలో ప్రతి ఇంటికి సంక్షేమ పథకాలు తీసుకువెళ్లిన ఘనత సీఎం కేసీఆర్‌కే దక్కిందన్నారు. రైతులకు రైతు బీమా, రైతుబంధు, వృద్ధులకు పెన్షన్, వితంతు మహిళలకు పెన్షన్, ఇండ్లు లేని వారికి డబుల్ బెడ్ రూమ్ వంటి పథకాలను ప్రజల ముందుకు తీసుకువచ్చి తెలంగాణ రాష్ట్రాన్ని అభివృద్ధి పరిచారన్నారు. కారు గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు.

పారిశుధ్య కార్మికునిపై చర్యలు తీసుకోవాలి



నవతెలంగాణ-కొల్చారం

నిబంధనలకు విరుద్ధంగా ఓ రాజకీయ పార్టీలో చేరి కండువాలు వేసుకుని ఎన్నికల ప్రచారం చేస్తున్న పంచాయతీ పారిశుధ్య కార్మికునిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని మండలంలోని పైతర గ్రామ యువకులు మరెళ్లి ప్రభాకర్, భూమయ్య, జాజుల అశోక్, మాణిక్యంలు అధికారులను కోరారు. శనివారం జిల్లా ఎన్నికల అధికారితోపాటు మండల పరిషత్ కార్యాలయంలోని ఎంపీడీవో గణేష్ రెడ్డికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండలంలోని పైతర గ్రామానికి చెందిన బట్ట జీవయ్య గత కొంత కాలంగా పైతర పంచాయతీ పరిధిలో పారిశుధ్య కార్మికునిగా, వాటర్ మెన్‌గా పనిచేస్తు, ఇటీవల బీఆర్ఎస్ పార్టీలో చేరి కండువా కప్పుకున్నట్లు తెలిపారు. విధి నిర్వహణలో ఉంటూ రాజకీయ పార్టీలో చేరడం, ఏకంగా ఎన్నికల ప్రచారంలో పాల్గొనడం చట్ట విరుద్ధమన్నారు. అంతేకాకుండా గత కొన్ని రోజులుగా ఎన్నికల ప్రచారంలో బిజీగా గడపడంతో గ్రామంలో మంచి నీటి సరఫరాకు అంతరాయం ఏర్పడుతుందని తెలిపారు. నిబంధనలకు విరుద్ధంగా పనిచేస్తున్న పారిశుధ్య కార్మికుని చట్టపరమైన చర్యలు తీసుకోవాలని అధికారులను కోరారు.

బీజేపీకి రాజీనామా బీఆర్ఎస్‌లో చేరిక

నవతెలంగాణ- చేగుంట

మండలంలోని రుక్మాపూర్ గ్రామానికి చెందిన 30 మంది యువకులు బీజేపీకి రాజీనామా బీఆర్ఎస్‌లో చేరారు. హైదరాబాద్‌లోని కొత్త ప్రభాకర్ రెడ్డి నివాసంలో శనివారం బీఆర్ఎస్ పార్టీలోకి కొత్త ప్రభాకర్ రెడ్డి సమక్షంలో కండువా కప్పి ఆహ్వానించారు. వారు మాట్లాడుతూ వృద్ధాప్య, వితంతు, ఒంటరి మహిళ, బీడీ కార్మికుల, వికలాంగుల పెన్షన్లు, రైతులకు 24 గంటల ఉచిత కరెంట్, రైతుబంధు, రైతు బీమా, కాలేశ్వరం నీళ్లు కాలువల ద్వారా తెచ్చి చెరువు, కుంటలు నింపారని, రెండు పంటలు పండించుకోవడానికి సమృద్ధిగా నీళ్లు ఉన్నాయని, భూగర్భ జలాలు కూడా పెరిగాయని అన్నారు. గ్రామాలలో తాగునీటి కొరత చాలా ఉండేదని, ఇంటింటికి మిషన్ భగీరథ ద్వారా తాగునీరు అందించామని అన్నారు. ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలే ప్రజలు ఆకర్షితులైతున్నారని, మూడోసారి రాష్ట్రంలో రాబోయే ముఖ్యమంత్రి కేసీఆర్ అని, దుబ్బాక నియోజకవర్గంలో గులాబి జండా ఎగరడం ఖాయమని, ప్రజలందరూ దుబ్బాక ఎమ్మెల్యే అభ్యర్థి కొత్త ప్రభాకర్ రెడ్డిని ఆశీర్వదించి కారు గుర్తుకు ఓటేయాలని, భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ చైర్మన్ పరమేష్, శ్రీరామ్, గణేష్ ,కరుణాకర్, యూత్ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

జీఎంఆర్‌కు రామచంద్రాపురం వర్తక సంఘం మద్దతు

నవతెలంగాణ-రామచంద్రాపురం



ఈ అసెంబ్లీ ఎన్నికల్లో పటాన్‌చెరు బీఆర్‌ఎస్ అభ్యర్థి గూడెం మహిపాల్‌రెడ్డి విజయానికి సంపూర్ణ సహకారం అందిస్తామని రామచంద్రాపురం పట్టణ వర్తక సంఘం సభ్యులు తెలిపారు. శుక్రవారం సాయంత్రం రామచంద్రాపురం పట్టణంలో ఏర్పాటు చేసిన వర్తక సంఘం ఆత్మీయ సమ్మేళనంలో ఎమ్మెల్యే జీఎంఆర్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు.

తెల్లాపూర్‌లో...

పటాన్‌చెరు నియోజకవర్గం తెల్లాపూర్ మున్సిపల్ పరిధిలో శనివారం ఏర్పాటు చేసిన అపార్ట్‌మెంట్ వాసుల ఆత్మీయ సమ్మేళనంలో ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి పాల్గొన్నారు.

మంత్రి సమక్షంలో బీఆర్‌ఎస్‌లో చేరిన యువకులు



నవతెలంగాణ-సిద్దిపేట

పట్టణంలోని 25వ వార్డుకి చెందిన సుంకోజ్ హరీశ్ చారి, 20 మంది యువత సిద్దిపేట మున్సిపల్ మాజీ చైర్మన్ కడవేరుగు రాజనర్సు ఆధ్వర్యంలో మంత్రి హరీశ్‌రావు సమక్షంలో బీఆర్‌ఎస్‌లో చేరారు.

24 గంటలు పని చేసే హరీశ్‌రావును ఆశీర్వదించాలి

సుడా చైర్మన్ మారెడ్డి రవీందర్ రెడ్డి

నవతెలంగాణ-సిద్దిపేట రూరల్



ప్రజా అభివృద్ధి కోసం 24 గంటలు పనిచేసే హరీశ్‌రావును ఆశీర్వదించాలని సుడా చైర్మన్ మారెడ్డి రవీందర్ రెడ్డి అన్నారు.

ముమ్మరంగా బీఆర్‌ఎస్ ప్రచారం

నవతెలంగాణ-మద్దూర్



మద్దూరు మండల పరిధిలో బీఆర్‌ఎస్ ప్రచారం కొనసాగుతుంది.

మూడోసారి కేసీఆర్ హ్యాట్రిక్ సీఎం

నవ తెలంగాణ-దుబ్బాక/దుబ్బాక రూరల్



రాష్ట్రంలో వరుసగా మూడోసారి కేసీఆర్ హ్యాట్రిక్ సీఎం అవుతారని మెదక్ ఎంపీ, బీఆర్‌ఎస్ దుబ్బాక ఎమ్మెల్యే అభ్యర్థి కొత్త ప్రభాకర్ రెడ్డి అన్నారు.

సీఎం సభను విజయవంతం చేద్దాం

నవతెలంగాణ-దుబ్బాక

పట్టణ కేంద్రంలోని దుంపలపల్లి రోడ్డులో ఆదివారం నిర్వహించనున్న ప్రజా ఆశీర్వాద సభను విజయవంతం చేయాలని బీఆర్‌ఎస్ నాయకులు కోరారు.

గీతం మేనేజ్‌మెంట్ విద్యపై అవినాష్ విద్యార్థులకు అవగాహన

నవతెలంగాణ-పటాన్‌చెరు



గీతం స్కూల్ ఆఫ్ మేనేజ్‌మెంట్ ద్వారా నిర్వహిస్తున్న కోర్సులు, ఇంటర్న్‌షిప్‌తో పాటు ఉద్యోగావకాశాల వంటి వాటిపై హైదరాబాద్‌లోని అవినాష్ కాలేజ్ ఆఫ్ కామర్స్ విద్యార్థులకు అవగాహన ఏర్పరుచుకున్నారు.

కష్టజీవుల సమస్యల పరిష్కారం కోసం పోరాటం

సీపీఎం ఎమ్మెల్యే అభ్యర్థిని గెలిపించాలి

సీపీఎం చేర్యాల పట్టణ కార్యదర్శి రాళ్ల బండి నాగరాజు

నవతెలంగాణ-చేర్యాల



నిరంతరం కష్టజీవుల సమస్యల పరిష్కారం కోసం పోరాటం చేస్తున్న జనగామ సీపీఎం పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి మోకు కనకారెడ్డిని గెలిపించాలని సీపీఎం చేర్యాల పట్టణ కార్యదర్శి రాళ్ల బండి నాగరాజు ఓటర్లను విజ్ఞప్తి చేశారు.

కాంగ్రెస్, బీజేపీలు గ్రాఫ్‌ను కోల్పోయాయి

ఈ ఎన్నికల్లో బీఆర్‌ఎస్‌దే ఘన విజయం

కేసీఆర్ నాయకత్వంపై ప్రజలకు సంపూర్ణ విశ్వాసం

నవతెలంగాణ-హుస్నాబాద్ రూరల్



కాంగ్రెస్, బీజేపీలు తెలంగాణలో తమ గ్రాఫ్‌ను కోల్పోయాయని రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు బి. వినోద్ కుమార్ విమర్శించారు.

మైనంపల్లి చిక్కడు.. దొరకడు ఎట్లా నమ్మేది..

మెదక్ బీఆర్‌ఎస్ అభ్యర్థి పద్మాదేవేందర్ రెడ్డి

నవతెలంగాణ-మెదక్



మైనంపల్లి హన్మంతరావు, ఆయన కొడుకు రోహిత్ చిక్కడు.. దొరకడు మెదక్ ప్రజలు ఎట్లా నమ్మి ఓట్లేస్తారని మెదక్ బీఆర్‌ఎస్ అభ్యర్థి పద్మాదేవేందర్ రెడ్డి పేర్కొన్నారు.

కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థిని ఎవరు గుర్తుపట్టరు

సునీతారెడ్డికి భారీ మెజార్టీ అందిస్తాం

నవ తెలంగాణ-నర్సాపూర్



నర్సాపూర్ నియోజకవర్గం నుంచి కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న ఆవుల రాజిరెడ్డిని ప్రజలు ఎవరూ గుర్తుపట్టరని...

లక్ష మెజారిటీతో కేసీఆర్ విజయం ఖాయం

నవతెలంగాణ-కొండపాక



గజ్వేల్ నియోజకవర్గంలో లక్ష ఓట్ల మెజారిటీతో సీఎం కేసీఆర్ విజయం ఖాయమని...

నవతెలంగాణ-ప్రజ్ఞాపూర్



మున్సిపాలిటీ అభివృద్ధిని చూసి ప్రజలు సీఎం కేసీఆర్‌కు మద్దతు పలుకుతున్నారని...

ప్రజలు మాకు ఓటర్లు కాదు కుటుంబం సభ్యులు

మంత్రి హరీశ్‌రావు సతీమణి శ్రీనిత

నవతెలంగాణ-సిద్దిపేట



సిద్దిపేట ప్రజలు మాకు ఓటర్లు కాదని, తమ కుటుంబం సభ్యులని, మంత్రి హరీశ్‌రావును భారీ మెజార్టీతో గెలిపించాలని మంత్రి హరీశ్‌రావు సతీమణి శ్రీనిత సిద్దిపేట ప్రజలను కోరారు. పట్టణంలో 16, 30, 31, 32, 40, 43వ వార్డుల్లో బీఆర్‌ఎస్ అభ్యర్థి, మంత్రి హరీశ్‌రావుకి మద్దతుగా...

నేడు దుబ్బాకలో సీఎం కేసీఆర్ ప్రజా ఆశీర్వాద సభ

ఏర్పాట్లను పరిశీలించిన ఎంపీ

నవతెలంగాణ-దుబ్బాక



దుబ్బాక పురపాలిక కేంద్రంలోని దుంపలపల్లి వెళ్లే మార్గంలో రిజిస్ట్రేషన్ ఆఫీస్ వద్ద ఆదివారం సాయంత్రం 4 గంటలకు నిర్వహించనున్న ప్రజా ఆశీర్వాద సభకు సీఎం కేసీఆర్ హాజరై ప్రసంగించనున్నారు.

సీనియర్ నాయకులు గన్నె భూమిరెడ్డి, ఆమ్మన మహిపాల్ రెడ్డి, గన్నె దినేష్ రెడ్డి, శ్రీనివాస్ యాదవ్, బండి రాజు పాల్గొన్నారు.

శాసనసభ ఎన్నికల్లో మతోన్మాద బీజేపీని ఓడించాలి

సీపీఎం జిల్లా కార్యదర్శి ఆముదాల మల్లారెడ్డి

నవతెలంగాణ-గజ్వేల్



నవంబర్ 30న జరుగు శాసనసభ ఎన్నికల్లో సిద్దిపేట జిల్లాలోని గజ్వేల్ దుబ్బాక నియోజకవర్గంలో బీజేపీని ఓడించాలని...

పారా లీగల్ వాలంటీర్లకు, ప్యానెల్ లాయర్లకు శిక్షణ కార్యక్రమం

నవతెలంగాణ-సంగారెడ్డి



జాతీయ న్యాయ సేవాధికార సంస్థ మరియు రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ హైదరాబాద్ వారి ఆదేశాలతో జిల్లా న్యాయ సేవాధికార సంస్థ...

సతీష్ కుమార్ ఓటేయాలని దివ్యాంగుల ప్రచారం

నవతెలంగాణ-హుస్నాబాద్ రూరల్



హుస్నాబాద్ బీఆర్‌ఎస్ అభ్యర్థి ఎమ్మెల్యే సతీష్ కుమార్‌కు ఓటేయాలని...

చింతా విజయం కోసం యువత కష్టపడాలి

బీఆర్‌ఎస్ యువ ఆత్మీయ సమ్మేళనంలో శ్రీనివాస్

నవతెలంగాణ-సంగారెడ్డి



సంగారెడ్డి శిల్పారామం ఫంక్షన్ హాల్‌లో...

చెరుకు శ్రీనివాస్ రెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించాలి

నవతెలంగాణ-తొగుట



చెరుకు శ్రీనివాస్ రెడ్డికి ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని...

రాష్ట్రస్థాయి సైక్లింగ్ పోటీలకు ఖేలో ఇండియా విద్యార్థులు

నవతెలంగాణ-సిద్దిపేట

రాష్ట్ర స్థాయి సైక్లింగ్ పోటీలకు ఖేలో ఇండియా సెంటర్ విద్యార్థులు ఎంపికైనట్లు ఖేలో ఇండియా సైక్లింగ్ కోచ్ కాటమీది సంజీవ్ తెలిపారు. శనివారం ఆయన మాట్లాడుతూ 63వ ఎస్‌జిఎఫ్ ఉమ్మడి జిల్లా స్థాయి పోటీల్లో సిద్దిపేట జిల్లా ఖేలో ఇండియా సెంటర్ విద్యార్థులు ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాల్లో నిలిచి 18 మెడల్స్ సాధించి, మంచి ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యారన్నారు. అక్కన్నపేట మండలం రామవరం గ్రామంలో జరిగిన జిల్లా స్థాయి పోటీలలో తమ విద్యార్థులు 13 మంది రాష్ట్ర స్థాయికి ఎంపికవడం సంతోషంగా ఉందన్నారు. డిస్ట్రిక్ట్ యూత్ అండ్ స్పోర్ట్స్ ఆఫీసర్ నాగేందర్, ఎస్‌జిఎఫ్ సెక్రెటరీ రామేశ్వర్ రెడ్డి , గర్ల్స్ హై స్కూల్ పిడి సుజాత, బాయ్స్ హై స్కూల్ పి డీ కాటం శ్రీనివాస్, హాస్టల్ వార్డెన్ సత్యనారాయణ, మల్లేశం, గర్ల్స్ హాస్టల్ వార్డెన్ మాధవి, సైక్లింగ్ అసోసియేషన్ అధ్యక్షుడు బండారుపల్లి శ్రీనివాసులు, సెక్రటరీ జంగాపల్లి వెంకట నరసయ్య, పిఈటి, పిడిలు ఉప్పలయ్య, వెంకట స్వామి, ప్రవీణ్, రామవరం స్కూల్ పిడి తిరుపతి, వెంకటేష్, డాక్టర్ మహేష్ వివిధ క్రీడల కోచులు క్రీడాకారులను అభినందించారు.



మంత్రి హరీశ్‌రావుకి 11 సంఘాల మద్దతు



నవతెలంగాణ-సిద్దిపేట

ఈ ఎన్నికల్లో మంత్రి హరీశ్‌రావుకి ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపిస్తామని 11 సంఘాల సభ్యులు, నాయకులు తమ మద్దతు పత్రాన్ని మంత్రి హరీశ్‌రావుకు శనివారం ఆయన నివాసంలో అందజేశారు. డా. బీఆర్ అంబేడ్కర్ మాల సదర్ సంఘం, నాయి బ్రాహ్మణ సంఘం, ముదిరాజ్ సంఘం, కల్లకుంట కాలనీ, తెలంగాణ విశ్రాంత పోలీసు అధికారుల సంక్షేమ సంఘం సిద్దిపేట జిల్లా, స్కూల్ ఫ్రెండ్స్ అసోసియేషన్ సిద్దిపేట జిల్లా, ముదిరాజ్ సంఘం భారత్ నగర్, సిద్దిపేట పట్టణ కేబుల్ ఆపరేటర్స్ అసోసియేషన్, ఎలక్ట్రికల్ మోటార్ రెవైండింగ్ మెకానిక్ యూనియన్, గాంధీ చౌక్ బిజినెస్ అసోసియేషన్, ది సిద్దిపేట టాక్సీ డ్రైవర్స్, ఓనర్స్ వెల్ఫర్ సొసైటి, అనుభవ వైద్యుల సంఘం, కొండపాక మండల్, ఆర్ ఎంపి యూనియన్‌లు తమ మద్దతు పత్రాలను అందజేశారు.

సీఎం కేసీఆర్‌దే సర్కారు

ఎఫ్‌డీసీ చైర్మన్ ఒంటేరు ప్రతాప్ రెడ్డి

నవతెలంగాణ-గజ్వేల్

గజ్వేల్ నియోజకవర్గంలో బీజేపీ బేజారు అయిపోయిందని, కాంగ్రెస్ కంగారు పడుతుందని తెలంగాణ రాష్ట్ర ఫారెస్ట్ చైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డి, గజ్వేల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ మాదాసు శ్రీనివాస్ అన్నారు. శనివారం అమ్మదిపూర్ గ్రామంలో సీఎం కేసీఆర్ విజయం కోసం భారీ రోడ్‌షో నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసీఆర్ సర్కారు మరోసారి రాబోతుందని వారు ఆశాభావం వ్యక్తం చేశారు. బీజేపీ అభ్యర్థి ఈటల రాజేందర్ అప్పుడే బేజార్ అయిపోయారని, కాంగ్రెస్ అభ్యర్థి నర్సారెడ్డి కంగారులో పడ్డారని వారు విమర్శించారు. నియోజకవర్గంలో కారు జోరు కొనసాగుతుందని ఏ



గ్రామానికి వెళ్లిన ప్రజలు నీరాజనం పడుతున్నారన్నారు. మండలంలో కొల్లూరు, షేర్‌పల్లి, దిలాల్పూర్, బెజుగామా తదితర కార్యక్రమంలో ఎంపీపీ అమరావతి, జెడ్పిటిసి పంగా మల్లేశం, మండల పార్టీ అధ్యక్షులు బెండ మధు, రైతు సమితి నాయకులు రాజిరెడ్డి, సర్పంచ్ మద్దూరి శ్రీనివాస్ రెడ్డి, నవ్య శ్రీనివాస్ రెడ్డి, ఆనంద్ బాబు, ఎంపీపీ మండల పరిషత్ ఉపాధ్యక్షులు కృష్ణ గౌడ్, మండల ప్రధాన కార్యదర్శి పాల రమేష్ గౌడ్ పాల్గొన్నారు.

సీఎం సభను విజయవంతం చేయాలి

నవతెలంగాణ-తొగుట

దుబ్బాకలో ఆదివారం జరిగే సీఎం కేసీఆర్ సభకు ప్రజలు పెద్ద ఎత్తున తరలివచ్చి జయప్రదం చేయాలని మండల బీఆర్ఎస్ అధ్యక్షులు జీడిపల్లి రాంరెడ్డి కోరారు. బీఆర్ఎస్ కార్యాలయంలో శనివారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ దుబ్బాకలో చదువుకున్న సీఎం కేసీఆర్‌తోనే దుబ్బాక అభివృద్ధి సాధ్యమన్నారు. తెలంగాణ లో సీఎం కేసీఆర్ హ్యాట్రిక్ సాధిస్తారని ధీమా వ్యక్తం చేశారు. దుబ్బాకలో ప్రభాకర్‌రెడ్డి ఘన విజయం ఖాయమన్నారు. సీఎం సభ కోసం గ్రామ గ్రామాన నుంచి పెద్ద ఎత్తున తరలి రావాలని ఆయన కోరారు. సమావే శంలో సిద్దిపేట ఆత్మ కమిటీ చైర్మన్ లక్కరసు ప్రభాకరవర్మ,వైస్



ఎంపీపీ బాసిరెడ్డి శ్రీకాంత్ రెడ్డి,మార్కెట్ కమిటీ చైర్మన్ దోమల కొమురయ్య, రైతు బంధు మండల అధ్యక్షుడు బోధనం కనకయ్య, సర్పంచ్లు సిరినేని గోవర్ధన్ రెడ్డి, మెట్టు వరలక్ష్మి స్వామి, ఎంపీటీసీ వేల్పుల స్వామి, మాజీ మండలధ్యక్షుడు చిలువేరి రాంరెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ బక్క కనకయ్య కుమార్ పాల్గొన్నారు.

ప్రభాకర్ రెడ్డి విజయంతోనే దుబ్బాక అభివృద్ధి

నవతెలంగాణ-రాయపోల్

సీఎం కేసీఆర్ ప్రవేశపెట్టిన సంక్షేమ, అభివృద్ధి పథకాలే బీఆర్ఎస్ అభ్యర్థి కొత్త ప్రభాకర్ రెడ్డిని గెలిపిస్తాయిని బీఆర్ఎస్ రాష్ట్ర యువజన విభాగం నాయకులు రాజిరెడ్డి అన్నారు. శనివారం మండలంలోని కొత్తపల్లి గ్రామంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కొత్త ప్రభాకర్ రెడ్డి విజయంతోనే దుబ్బాక అభివృద్ధి సాధ్యమవతుందని, బీఆర్ఎస్ ప్రభుత్వం సంక్షేమం, అభివృద్ధి పథకాలను ప్రవేశపెడుతూ రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్తుందన్నారు. రాష్ట్రంలో అమలవుతున్న సంక్షేమ, అభివృద్ధి పథకాలను ప్రజలకు వివరిస్తూ బీఆర్ఎస్‌కి ఓటు వేయాలని ఓటర్లను కోరారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల ఉపాధ్యక్షులు సత్యం, గ్రామ అధ్యక్షులు బాల నర్సయ్య, నాయకులు మంతూరు యాదగిరి, మధు, రాజానర్స్, రమేశ్, మల్లేశ్, కల్లూరి



రాజు, శ్రీనివాస్, స్వామి, నర్సింలు, ఎల్లం, కనకయ్య తదితరులు పాల్గొన్నారు.

ఓట్ల కోసమే.. కాంగ్రెస్ రాజకీయం

మాజీ రాజ్యసభ సభ్యులు కెప్టెన్ వి లక్ష్మికాంత రావు



నవతెలంగాణ-హుస్నాబాద్ రూరల్

మాజీ ప్రధాని స్వర్గీయ పివి నరసింహారావు పేరును ఉచ్చరించే నైతిక హక్కు, అర్హత కాంగ్రెస్‌కు, ప్రియాంక గాంధీకి లేవని, కేవలం ఓట్లకోసం పివి పేరును కాంగ్రెస్ వాడుకుంటోందని మాజీ ఎంపీ కెప్టెన్ వి. లక్ష్మీకాంత రావు ధ్వజమెత్తారు. శనివారం హుస్నాబాద్ పట్టణంలోని బీఆర్ఎస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో కెప్టెన్ లక్ష్మీకాంతరావు మాట్లాడారు. హుస్నాబాద్‌లో శుక్రవారం జరిగిన కాంగ్రెస్ బహిరంగ సభలో కాంగ్రెస్ నేత ప్రియాంక గాంధీ స్వర్గీయ పివి నరసింహారావు పేరుతో ఓట్లు అడగడాన్ని అయన తీవ్రంగా ఖండించారు. రాబోయే ఎన్నికల్లో బీఆర్ఎస్ తెలంగాణాలో జయకేతనం ఎగురవేస్తుందని, హుస్నాబాద్‌లో సతీష్ కుమార్ భారీ మెజారిటీతో విజయం సాధించబోతున్నారన్నారు. మరోసారి సీఎంగా కేసీఆర్ పగ్గాలు చేపడతారన్నారు. ఈ కార్యక్రమంలో హనుమకొండ జడ్పీ చైర్మన్ సుధీర్ బాబు, మాజీ మున్సిపల్ చైర్మన్ సుద్దాల చంద్రయ్య మాజీ మార్కెట్ చైర్మన్ లింగాల సాయిలు పాల్గొన్నారు.

అభివృద్ధి అంటే ఈటెలకు తెలుసా

డివిజన్ ఆత్మ కమిటీ చైర్మన్ ఉడెం కృష్ణారెడ్డి



నవతెలంగాణ-గజ్వేల్

అభివృద్ధి అంటే ఏమిటో బీజేపీ అభ్యర్థి ఈటెల రాజేందర్‌కు తెలుసా అని గజ్వేల్ డివిజన్ ఆత్మ కమిటీ చైర్మన్ కృష్ణారెడ్డి అన్నారు. శనివారం పట్టణంలో ఇంటింటి ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గజ్వేల్ ఎమ్మెల్యేగా ఒక సారి పనిచేసిన తూముకుంట నర్సారెడ్డి ఏమి అభివృద్ధి జరిగిందో ఒకసారి గుర్తు చేసుకోవాలన్నారు. కాంగ్రెస్, టిడిపి ప్రభుత్వాలు గజ్వేల్ అభివృద్ధిని పట్టించుకోలేదని ఆయన విమర్శించారు. 2014లో సీఎం కేసీఆర్ గజ్వేల్ అసెంబ్లీ బరిలో ఎమ్మెల్యేగా నిలిచి గెలిచి సీఎం అయ్యారని దీంతో అభివృద్ధి శరవేగంగా జరిగిందన్నారు. సీఎం కేసీఆర్‌ను గెలిపించాలని ఆయన కోరారు.

పోస్టల్ బ్యాలెట్‌ను వినియోగించుకున్న ఉద్యోగులు



నవతెలంగాణ-సిద్దిపేట కలెక్టరేట్

ఎన్నికల పోలింగ్ విధులను నిర్వహిస్తున్న 1875 మంది ప్రభుత్వ ఉద్యోగులు పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు హక్కును వినియోగించుకున్నారని జిల్లా కలెక్టర్ ప్రశాంత్ జీవన్ పాటిల్ తెలిపారు. జిల్లాలోని 4 నియోజకవర్గాల పరిధిలో విధులు నిర్వహిస్తున్న 2101 మంది ప్రభుత్వ ఉద్యోగులకు జిల్లా ఎన్నికల అధికారి ద్వారా వారు పనిచేస్తున్న జిల్లా కలెక్టర్లకు పోస్టల్ బ్యాలెట్స్‌ను పంపించామన్నారు. అలాగే సిద్దిపేట జిల్లాలో ఎన్నికల ప్రిసైడింగ్, అసిస్టెంట్ ప్రిసైడింగ్ అధికారులుగా ఎన్నికల విధులు నిర్వహిస్తూ ఇతర జిల్లాలో ఓటును కలిగి ఉండి పోస్టల్ బ్యాలెట్ కోసం దరఖాస్తు చేసుకున్న ఉద్యోగులు శనివారం సిద్దిపేట కలెక్టర్ కార్యాలయంలో ఓటు వేయాలని సూచించారు.

తడిసిన ధాన్యాన్ని యుద్ధ ప్రాతిపాదికన కొనుగోలు చేయాలి



నవతెలంగాణ-బెజ్జంకి

అకాల వర్షం వల్ల కొనుగోలు కేంద్రాల్లో తడిసిన వరి ధాన్యాన్ని యుద్ధ ప్రాతిపాదికన ప్రభుత్వాధికారులు కొనుగోలు చేయాలని సీపీఐ(ఎం) మండల కార్యదర్శి తిప్పారపు శ్రీనివాస్ డిమాండ్ చేశారు. శనివారం మండల పరిధిలోని రేగులపల్లి వరిధాన్యం కొనుగోలు కేంద్రంలో తడిసిన వరి ధాన్యాన్ని తిప్పారపు శ్రీనివాస్ రైతులతో కలిసి పరిశీలించారు.

క్రాంతి స్కూల్‌లో ఓటర్ అవగాహన



నవతెలంగాణ-సిద్దిపేట

నవంబర్ 30న జరిగే అసెంబ్లీ ఎన్నికలకు సంబంధించిన ఓటర్ అవగాహన కార్యక్రమాన్ని ఒక పాట రూపంలో విద్యార్థిని విద్యార్థుల చేత వినూత్నంగా ప్రదర్శించినట్లు క్రాంతి స్కూల్ కరస్పాండెంట్ భగవాన్‌రెడ్డి తెలిపారు. స్థానిక పాత బస్టాండ్, ముస్తాబాద్ చౌరస్తా, బిజెఆర్ చౌరస్తాలలో విద్యార్థులు నృత్యం చేస్తూ ఓటర్లను చైతన్య పరిచారు. ఓటు హక్కును వినియోగించుకొని దేశ భవిష్యత్తుకు దిశా నిర్దేశం చేసే విధంగా ఓటు వేయాలని కోరారు. ఓటర్ల చైతన్యానికి సంబంధించిన పాటను నృత్యం చేస్తూ సబికులను ఔరా! అనిపించి, అబ్బురపరిచారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సిద్దిపేట జిల్లా ప్రైవేట్ పాఠశాలల (ట్రస్మా)జిల్లా అధ్యక్షులు జగ్గు మల్లారెడ్డి, పాఠశాల చైర్మన్ పబ్బతి అర్పిత, ప్రిన్సిపల్ కుమార స్వామి, ఉపాధ్యాయులు, ట్రస్మా జిల్లా ప్రతినిధులు పాల్గొన్నారు.

గ్రామ దేవతల ఆలయాల నిర్మాణం కోసం భూమి పూజ



నవతెలంగాణ-తొగుట

ఆర్అండ్ఆర్ కాలనీ ఏటీగడ్డ కిష్టాపూర్ గ్రామంలో గ్రామ దేవతల ఆలయాలు నిర్మాణం కోసం భూమి పూజ చేశామని సర్పంచ్ దామరంచ ప్రతాప్ రెడ్డి తెలిపారు. శనివారం ఆయన మాట్లాడుతూ మల్లన్నసాగర్ ప్రాజెక్టు నిర్మాణంలో ఏటీ గడ్డ కిష్టాపూర్ గ్రామం ముంపునకు గురైన విషయం తెలిసిందేనన్నారు. 3 సంవత్సరాల క్రితం గ్రామ ప్రజలను ఆర్అండ్ఆర్ కాలనీ గజ్వేల్ డబుల్ బెడ్ రూమ్‌లలోఉంటున్నామని, అప్పటి నుంచి గ్రామ ప్రజలు నూతన గృహ ప్రవేశాలు, యువతి, యువకుల వివాహాలు చేశారన్నారు. కానీ గ్రామ దేవతల ఆలయాలు లేకపోవడంతో ప్రజలు అనేక ఇబ్బందులు పడ్డారని తెలిపారు. గ్రామ ప్రజల సమక్షంలో గ్రామానికి అందుబాటులో గ్రామ దేవతల ఆలయాలు నిర్మాణం చేసి ప్రజలకు అందుబాటులో తీసుకు వస్తామన్నారు. అందుకోసం భూమి పూజ చేశామన్నారు.

సీఎం సభకు పటిష్ట బందోబస్తు ఏర్పాటు



నవతెలంగాణ-దుబ్బాక

దుబ్బాక పట్టణంలో ఆదివారం నిర్వహించనున్న సీఎం కేసీఆర్ ప్రజా ఆశీర్వాద సభకు సంబంధి ంచిన ఏర్పాట్లను సిద్దిపేట పోలీస్ కమిషనర్ శ్వేత శనివారం పరిశీలించారు. సభా ప్రాంగణం, పరిసర ప్రాంతాల్లో అడిషనల్ డీసీపీలు, ఏసీపీలు, సీఐలు, ఎస్ఐలు, పోలీసు సిబ్బందితో కలిసి 6 సెక్టార్లుగా పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. సభ ఏర్పాట్లు, పాటించవలసిన జాగ్రత్తలు, పార్కింగ్, హెలిప్యాడ్ తదితర అంశాలపై పోలీస్ అధికారులకు దిశా నిర్దేశం చేశారు. అడిషనల్ డీసీపీలు అందే శ్రీనివాస్ రావు, ఎస్.మల్లారెడ్డి, రామచంద్రారావు, సుభాష్ చంద్రబోస్, ఏసీపీలు సురేందర్‌రెడ్డి, రమేష్, చంద్రశేఖర్, రవీందర్ రాజు, ప్రసన్నకుమార్, శ్రీనివాస్, సీఐలు మునూరు కృష్ణ, ఎస్‌బీ ఇన్‌స్పెక్టర్ రఘుపతిరెడ్డి, గంగరాజు పాల్గొన్నారు.



రేపటి ప్రజా ఆశీర్వాద సభను జయప్రదం చేయాలి

నవతెలంగాణ-జోగిపేట

జోగిపేట శివారులో రేపు(సోమవారం) జరగనున్న సీఎం ప్రజా ఆశీర్వాద సభకు ఎద్ద ఎత్తున హాజరై.. సభను విజయవంతం చేయాలని టీఎస్టీపీసీ రాష్ట్ర చైర్మెన్ మఠం బిక్షపతి, సంగారెడ్డి జెడ్పీ చైర్‌పర్సన్ మంజుశ్రీలు పిలుపునిచ్చారు. ఈ మేరకు సభా ఏర్పాట్లను శనివారం వారు పరిశీలించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన విలేకరు సమావేశంలో మాట్లాడుతూ.. ఎన్నికల ప్రచారం నేపథ్యంలో సీఎం కేసీఆర్ జోగిపేటలో బహిరంగ సభకు రేపు రానున్నరన్నారు. కాబట్టి యోజకవర్గంలోని పార్టీ నాయకులు, ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలు, అభిమానులు, ప్రజలు పెద్ద ఎత్తున తరలివచ్చి సభను విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మార్క్‌ఫెడ్ డైరెక్టర్ జగనోమ్రహన్ రెడ్డి, మాజీ జడ్పీ చైర్‌పర్సన్ బాలయ్య, జోగిపేట మున్సిపల్ చైర్మెన్ మల్లయ్య, మార్కెట్ కమిటీ చైర్మెన్ పల్లె సంజీవయ్య, రైతు సమన్వయ సమితి సభ్యులు జగన్ రెడ్డి, మార్కెట్ డైరెక్టర్ అశోక్, మాజీ మార్కెట్ చైర్మన్ నాగభూషణం, పట్టణ అద్యక్షుడు సార శ్రీధర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



అభివృద్ధిని చూసి బీఆర్ఎస్‌లోకి చేరికలు

నవతెలంగాణ-నారాయణఖేడ్‌రూరల్

నారాయణఖేడ్ అభివృద్ధిని చూసి సంక్షేమ పథకాలకు ఆకర్షితులై కాంగ్రెస్ పార్టీ నుంచి పెద్దఎత్తున బీఆర్ఎస్‌లో చేరుతున్నారని ఎమ్మెల్యే మహా రెడ్డి భూపాల్ రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. 60 ఏండ్ల నుంచి అభివృద్ధి చేయలేని నాయకులు ఇప్పుడు ఓట్ల కోసం వస్తున్నారని.. వాళ్లతో జాగ్రత్త ఉండాలన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వ సంక్షేమ పథకాలతో తెలంగాణ నేడు దేశంలోని అభివృద్ధిలో ముందంజలో ఉందన్నారు. కాబట్టి మరోమారు కారు గుర్తుకే ఓటేసి గెలిపించాలన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ లక్ష్మీ రవీందర్ నాయక్, లక్ష్మణ్ నాయక్ తదితరులు ఉన్నారు.

ఎన్నికలు ప్రశాంతంగా జరిగేలా సహకరించాలి



నవతెలంగాణ-సంగారెడ్డి

ఈ అసెంబ్లీ ఎన్నికలు పారదర్శకంగా, ప్రశాంతంగా జరిగేలా పొలిటికల్ పార్టీల ప్రతినిధులు సహకరించాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ డాక్టర్ శరత్ కోరారు. జిల్లా ఎన్నికల అధికారి కార్యాలయంలోని తన ఛాంబర్‌లో పొలిటికల్ పార్టీల ప్రతినిధులతో శనివారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. పోలింగ్ రోజున పొలిటికల్ పార్టీల ప్రతినిధులు, అభ్యర్థులు ఎన్నికల కమిషన్ నిబంధనలను కచ్చితంగా పాటించాలని కోరారు. పోలింగ్ కేంద్రం నుండి 200 మీటర్ల పరిధిలో ఎలాంటి ఎన్నికల బూత్ ఏర్పాటు చేయొద్దన్నారు. ప్రభుత్వ లేదా ప్రైవేట్ ఆస్తులపై ఆక్రమణల ద్వారా, మతపరమైన ప్రదేశాలలో ప్రాంగణాల్లో, విద్యాసంస్థలు ఆసుపత్రులకు అనుకొని ఉన్న చోట ఎన్నికల బూత్ ఏర్పాటు చేయొద్దన్నారు. పోలింగ్ కేంద్రాలకు వెళ్లే ఓటర్లను అడ్డగించొద్దని.. ఓటర్లను ఎలాంటి ప్రలోభాలకు లోను చేయొద్దన్నారు. పోలింగ్ రోజున పోలింగ్ కేంద్రం చుట్టూ 200 మీటర్ల పరిధిలో ఎటువంటి ఎన్నికల ప్రచారం చేయరాదని స్పష్టం చేశారు. ఎన్నికల కమిషన్ నియమించిన పరిశీలకులు, అధీకృత ఎన్నికల/పోలీస్ అధికారులకు మినహా, ఇతరులకు పోలింగ్ కేంద్రం లోపలికి మొబైల్ ఫోన్లు, వైర్లెస్ సెట్లు అనుమతించరని, పోలింగ్ స్టేషన్ కు వంద మీటర్ల పరిసరాలలో ఉపయోగించొద్దన్నారు. ఓటర్లు స్వేచ్ఛయుత వాతావరణంలో నైతికంగా తమ ఓటు హక్కును వినియోగించుకునేలా సహకరించాలన్నారు.ఓటు హక్కు గల ప్రతి ఒక్కరు తమ ఓటు హక్కు వినియోగించుకునేలా చైతన్య పరచాలన్నారు. జిల్లా యంత్రాంగానికి అన్ని విధాల సహకరించి ఎన్నికలు సజావుగా విజయవంతంగా జరిగేలా చూడాలని కలెక్టర్ కోరారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ మాధురి, డీఆర్ఓ నగేష్, ఎన్నికల విభాగపు అధికారి దశరథ్, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు పాల్గొన్నారు.

కందిలో దళితుల ఆత్మీయ సమ్మేళనం



నవతెలంగాణ-కంది

ఎంపీటీసీ నందా కిషోర్ ఆధ్వర్యంలోమండలంలోని ఎస్ఎస్ గార్డెన్‌లో సంగారెడ్డి నియోజకవర్గం దళితుల ఆత్మీయ సమ్మేళనాన్ని శనివారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా ఎర్రోళ్ల శ్రీనివాస్, సంగారెడ్డి ఎమ్మెల్యే అభ్యర్థి చింతా ప్రభాకర్, పట్నం మాణిక్యం పాల్గొ న్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. రాష్ట్రంలో కళాకారుల్లో దళితులే అత్యధికంగా ఉన్నారన్నారు. రాష్ట్రంలో గానీ, దేశంలో గానీ అత్యంత వివక్షకు గురవుతున్న వారు కేవలం దళితులు మాత్రమే అన్నారు. కాంగ్రెస్ హయాంలో బడుగు బలహీన వర్గాల వారికీ అన్యాయం జరిగిందన్నారు. కానీ బీఆర్ఎస్ ప్రభుత్వం దళితులను అన్నింట్లో ముందండాలని ప్రోత్సహిస్తున్నదన్నారు. బీజేపీ ప్రభుత్వం నేడు దళితులకు ఎస్సీ వర్గీకరన చేయాలని అంటున్నదని.. కానీ తాము 2014లోనే దళితులకు ఎస్సీ వర్గీకరణ చేయాలని పోరాటం చేశామన్నారు. కానీ నాడు బీజేపీ ప్రభుత్వం పట్టించుకోలేదన్నారు. దళితులు బాగుపడాలన్నా.. అబివృద్ధి చెందాలన్నా కేవలం బీఆర్ఎస్‌తోనే సాధ్యమన్నారు. అందుకని ఎల్లవేళలా ప్రజలతో ఉండే నాయకుడిని ఎన్నుకోవాలన్నారు. కాంగ్రెస్ కల్లబొల్లి మాటలు నమ్మి మోసపోవద్దన్నారు. ఎప్పటికి అందుబాటులో ఉండే చింత ప్రభాకర్‌ను అత్యధిక మెజారిటీతో గెలిపించాలన్నారు. ఈ కార్యక్రంలో బీఆర్ఎస్ నాయకులు బుచ్చి రెడ్డి, ప్రేమానందం, దళిత నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఆశీర్వదిస్తే మరింత అభివృద్ధి చేస్తా..

నవతెలంగాణ-ఐడీఏబొల్లారం, జిన్నారం

సీఎం కేసీఆర్ నాయకత్వంలో పదేండ్ల కాలంలో తెలంగాణ దేశానికే ఆదర్శంగా నిలిచిందని.. ఈ అభివృద్ధి ఇలాగే కొనసాగాలంటే మరోమారు కారు గుర్తుకే ఓటేసి గెలిపించాలని పటాన్చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా జిన్నారం మండల పరిధిలోని గడ్డపోతారం, అలీనగర్, కిష్టయ్యపల్లి, కాజిపల్లి తదితర కాలనీల్లో మహిపాల్ రెడ్డి శనివారం రోడ్ షో నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశాల్లో ఆయన మాట్లాడుతూ.. దశాబ్ది కాలంలో తెలంగాణ రాష్ట్రంలోని ప్రతి ఇల్లు సంక్షేమంతో ప్రతి గ్రామం అభివృద్ధితో కలకలలాడుతోందని తెలిపారు. కాబట్టి మరింత అభివృద్ధి, సంక్షేమం జరగాలంటే మరోసారి బీఆర్ఎస్ ప్రభుత్వమే రావాలన్నారు. కాబట్టి అందరూ కారు గుర్తుకు ఓటేసి గెలిపించాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ వైస్ చైర్మెన్ ప్రభాకర్, సీనియర్ నాయకులు వెంకటేష్‌గౌడ్, ఆయా గ్రామాల సర్పంచులు ఎంపీటీసీలు, సీనియర్ నాయకులు మండల పార్టీ అధ్యక్షులు రాజేష్ గ్రామ కమిటీల అధ్యక్షులు కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.



బీఆర్ఎస్‌లోకి బీజేపీ నేత లక్ష్మణరావు..

సంగారెడ్డి జిల్లా బీజేపీ నేత మద్దూరు లక్ష్మణరావు బృందం గుడ్డపోతానం సర్పంచ్ పులిగిల్ల ప్రకాశం చారి ఆధ్వర్యంలో బీఆర్ఎస్‌లో చేరారు. ఈ మేరకు ఎమ్మెల్యే జీఎంఆర్ గులాబీ కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు.

చింతా ప్రభాకర్‌కు వీరశైవ లింగాయత్ మద్దతు



నవతెలంగాణ-సదాశివపేట

సంగారెడ్డి నియోజకవర్గ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి చింతా ప్రభాకర్‌కు వీరశైవ లింగాయత్ సభ్యులు తమ పూర్తి మద్దతును తెలిపారు. ఈ మేరకు ఆ సంఘం మాజీ అధ్యక్షులు ఏ.సిద్దేశ్వర్, జిల్లా గౌరవ అధ్యక్షులు శివచంద్ర పాటిల్‌లు శనివారం విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి ఏకగ్రీవ తీర్మానం చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ.. వీరశైవ లింగాయత్ అభివృద్ధి కోసం పట్టణంలోని బసవ సేవా సదన్ ఫంక్షన్ హాల్ నిర్మాణానికి చింతా ప్రభాకర్ రూ.50 లక్షలు నిధులు ఇచ్చారన్నారు. అదేవిధంగా ఎడ్ల బజార్ బసవేశ్వర కళ్యాణ మండపానికి రూ.40 లక్షలు ఇచ్చినట్టు చెప్పారు. కోకా పేటలో కోట్ల విలువ విలువచేసే ఒక ఎకరా స్థలం అందిచారని.. జిల్లా సమాజ భవనం కోసం కంది మండలంలో సుమారు ఐదు కోట్ల విలువ స్థలాన్ని కేటాయించారన్నారు. అదేవిధంగా రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ బసవ జయంతిని అధికారికంగా నిర్వహించడం హర్షణీయనమన్నారు. కాబట్టి వీరశైవులందరూ చింత ప్రభాకర్ గెలుపు కోసం కృషి చేయాలని సమాజం తరఫున పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో సమాజం జిల్లా కోశాధికారి చంద్ర కాంత్, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ ఇప్పపల్లి నర్సింలు, బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు ఆత్మకూరు నాగేష్, మల్లికార్జున్, బజార్ సమాజం ప్రధాన కార్యదర్శి గందిగేరాజు, సమాజం యువజన నాయకుడు శాంత్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

కౌన్సిలర్ శివకుమార్ ఇంటింటి ప్రచారం

చింతా ప్రభాకర్‌కు మద్దతుగా సదాశివపేటలోని 20వ వార్డ్ కౌన్సిలర్ ఆకుల శివకుమార్ శనివారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈవీఎం మిషన్ నమూనాలతో ప్రచారం చేస్తూ.. కారు గుర్తుకు ఓటేయాలని ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు సంగమేశ్వర్ రెడ్డి, శ్రీనివాస్, బక్కప, నాగు, శంకర్, వీరు, బాలు తదితరులు పాల్గొన్నారు.



పోలింగ్ కేంద్రాలను పరిశీలించిన మెదక్ డీపీఓ

నవతెలంగాణ-హత్నూర

మండలంలోని ముచ్చర్ల గ్రామంలో గల పోలింగ్ కేంద్రాన్ని మెదక్ జిల్లా డీపీఓ సాయిబాబా పరిశీలించారు. రాబోయే అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా పోలింగ్ కేంద్రాల పరిశీలన కోసం శనివారం ముచ్చర్ల పాఠశాలలో కరెంట్, ఫర్నిచర్, నీటివసతి, మూత్రశాలలు, వృద్ధుల దివ్యాంగుల కోసం ర్యాంపులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ సువర్ణ తదితరులు అధికారులు పాల్గొన్నారు.



బీఆర్ఎస్‌లో చేరికలు

నవతెలంగాణ-సదాశివపేట

బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు శివరాజ్ పాటిల్ ఆధ్వర్యంలో సదాశివపేట మండలం చందాపూర్ గ్రామానికి చెందిన 50 మంది యువకులు రాష్ట్ర నాయకుడు చింత సాయినాథ్ సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. అనంతరం శివరాజ్ పాటిల్, చింత సాయినాథ్ లు మాట్లాడుతూ.. రాష్ట్రంలో రైతులకు ఉచిత విద్యుత్తు, రైతుబంధు, రైతు బీమా, ఆడపిల్లలకు కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్, మిషన్ భగీరథ ద్వారా ప్రతి ఇంటికి తాగునీటిని అందిస్తూ దేశంలోనే ఆదర్శవంతమైన పాలన సీఎం కేసీఆర్ అందిస్తున్నారన్నారు. సీఎం కేసీఆర్ చేస్తున్న అభివృద్ధిని చూసి ప్రజలు స్వచ్ఛందంగా బీఆర్ఎస్‌లో చేరుతున్నారన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు శాంత్ కుమార్, యువ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



చంటి క్రాంతి కిరణ్‌ను మరోమారు ఆశీర్వదించండి

నవతెలంగాణ-జోగిపేట

ఈ ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థి చంటి క్రాంతి కిరణ్‌ను మరోమారు ఆశీర్వదించి.. భారీ మెజార్టీతో గెలిపించాలని జోగిపేట ఆత్మ కమిటీ డైరెక్టర్ మహేష్ యాదవ్, జోగిపేట మార్కెట్ డైరెక్టర్ అశోక్‌లు ప్రజలకు విజ్ఞప్తి చేశారు. జోగిపేట మున్సిపాల్టీ పరిధిలోని 11వ వార్డులో శనివారం ఇంటింటి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. బీఆర్ఎస్ మేనిఫెస్టోను ఓటర్లకు వివరించి కారు గుర్తుకు ఓటు వేయాలి అని విజ్ఞప్తి చేశారు. సీఎం కేసీఆర్ చేసిన అభివృద్ధి సంక్షేమ పథకాలే గెలిపిస్తాయని వారు ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు సంతోష్ కుమార్, మల్లేశం, కడల రమేష్, భీమ్‌రాజ్, కృష్ణ, ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

ఏనుగు గుర్తుకు ఓటేయండి



నవతెలంగాణ-నారాయణఖేడ్‌రూరల్

ఏనుగు గుర్తుకు ఓటేసి.. తనను భారీ మెజార్టీతో గెలిపించాలని బీఎస్పీ ఖేడ్ ఎమ్మెల్యే అభ్యర్థి అల్లావుద్దీన్ ప్రజలకు విజ్ఞప్తి చేశారు. నారాయణఖేడ్ పట్టణంలో శనివారం ప్రచార కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. బీఎస్పీని గెలిపిస్తే ఉచిత విద్యా, వైద్యం అందిస్తామని అన్నారు. కాబట్టి ఏనుగు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలన్నారు. ఈ కార్యక్రమంలో బీఎస్పీ అసెంబ్లీ ఇంచార్జ్ పండరి, హనుమంతు, ప్రవీణ్, రఘు, రాజు, నాందేవ్ తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధే ధ్యేయంగా పనిచేస్తా

నవతెలంగాణ-కొండాపూర్

అభివృద్ధే ధ్యేయంగా పని చేస్తానని సంగారెడ్డి నియోజకవర్గ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి చింతా ప్రభాకర్ అన్నారు. మండలంలోని పలు గ్రామాల్లో శనివారం ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. బీఆర్ఎస్‌తోనే అభివృద్ధి సాధ్యమన్నారు. తెలంగాణ వచ్చిన తర్వాత ప్రతీ గ్రామాన్ని కేసీఆర్ ఎంతో ఆధునికంగా అభివృద్ధి చేశాడన్నారు. తెలంగాణ రాకముందు పొద్దున 06:00 గంటలకు కరెంటు పోతే మళ్ళీ సాయంత్రం 06:00 వరకు వచ్చే వచ్చేదనిగుర్తు చేశారు. కానీ ఇప్పుడు బీఆర్ఎస్ పాలనలో 24 గంటల కరెంటు ఉంటుం దన్నారు. ఇలాంటి ఎన్నో సంక్షేమ పథకాలతో తెలంగాణ నేడు దేశానికే ఆదర్శంగా నిలిచిందన్నారు. కాబట్టి ఈ ఎన్నికల్లో కారు గుర్తుకే ఓటేయాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండలాధ్యక్షులు



ఎం.విటల్, రాజేశ్వర దేశ్పాండే, మాజీ సర్పంచ్ సత్తనందం, ఉపసర్పంచ్ రామప్ప, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



అభివృద్ధిని బలపరచండి.. సంక్షేమాన్ని కొనసాగించండి

నవతెలంగాణ-పటాన్‌చెరు

ఈ ఎన్నికల్లో బీఆర్ఎస్‌కు ఓటు వేసి కొనసాగుతున్న అభివృద్ధి, సంక్షేమాన్ని బలపరచాలని ఆ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి గూడెం మహిపాల్ రెడ్డి ప్రజలకు విజ్ఞప్తి చేశారు. పటాన్‌చెరు మండలం పాటి, కర్దనూర్ గ్రామాల్లో శుక్రవారం రాత్రి ఎమ్మెల్యే ఎన్నికల ప్రచారం రోడ్ షో నిర్వ హించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశాలలో ఆయన మాట్లాడుతూ.. ఐదేళ్లపాటు ప్రజల కష్టనష్టాలను పట్టించుకోని ప్రతిపక్ష పార్టీలు నేడు ప్రజల కోసం పని చేస్తామంటూ ప్రచారాలు నిర్వహించడం సిగ్గుచేటని విమర్శించారు. అభివృద్ధి కొనసాగాలంటూ మరోమారు బీఆర్ ఎస్‌నే గెలిపించాలన్నారు. ఈ కార్యక్రమాల్లో మాజీ ఎమ్మెల్యే సత్యనారాయ ణ, ఎంపీపీ సుష్మా శ్రీ వేణుగోపాల్ రెడ్డి, జడ్పిటిసి సుప్రజా వెంకట్ రెడ్డి, వైస్ ఎంపీపీ స్వప్న శ్రీనివాస్, పార్టీ అధ్యక్షులు పాండు తదితరులు పాల్గొన్నారు.

చింతా కోసం 'కటింగ్, షేవింగ్ చేస్తూ' ప్రచారం



నవతెలంగాణ-సంగారెడ్డి

సంగారెడ్డి బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి చింతా ప్రభాకర్‌కు మద్దతుగా సంగారెడ్డి నాయీ బ్రాహ్మణ యువజన సంఘం ఆధ్వర్యంలో శనివారం వినూత్న రీతిలో ప్రచారం చేపట్టారు. పట్టణంలోని సెలూన్ టు సెలూన్ తిరుగుతూ.. ప్రతీ సెలూన్‌లో కటింగ్, షేవింగ్ చేస్తూ ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా నాయీ బ్రాహ్మణ యువజన సంఘం అధ్యక్షులు చరణ్ మాట్లాడుతూ.. బీఆర్ఎస్ ప్రభుత్వం వచ్చిన తరువాతే నాయి బ్రాహ్మణలను గుర్తించిందన్నారు. హెయిర్ సెలూన్‌లకు ఉచిత కరెంటు, ఉచిత న్యూస్ పేపర్, బీసీ బంధు, డబుల్ రూమ్‌లు, తదితరులు సంక్షేమ పథకాలను కేసీఆర్ ప్రభుత్వమే ఇచ్చిందన్నారు. సెలూన్ షాపులకు కమర్షియల్ విద్యుత్ కనెక్షన్‌ను రద్దు చేయాలని 30 ఏండ్లుగా ప్రాధేయపడుతున్నా ఏ ప్రభుత్వం పట్టించుకోలేదని.. కానీ బీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే 19 నెలల్లోనే ఆ సమస్యను పరిష్కరించిందని గుర్తు చేశారు. నాయీ బ్రాహ్మణులకు తొలిసారి రాజకీయ ప్రాతినిధ్యం కల్పించిన ఘనత బీఆర్ఎస్‌కే దక్కిందన్నారు. హైదరాబాద్ జీహెచ్ఎంసీ ఎన్నికల్లో నాయీ బ్రాహ్మణులకు రెండు కార్పొరేటర్ టికెట్లను ఇచ్చిందన్నారు. కాబట్టి బీఆర్ఎస్‌కు మద్దతుగా.. సంగారెడ్డి నియోజకవర్గ అభ్యర్థి చింతా ప్రభాకర్‌ను భారీ మెజార్టీతో గెలిపించుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు ఆకాశవేణి, నాయి బ్రాహ్మణ యువజన సంఘం ఉపాధ్యక్షులు శ్రీశైలం, ప్రధాన కార్యదర్శి రాము, గౌరవ నాగభూషణం, అధ్యక్షులు లకుడారం మాణిక్ ప్రభు, దత్తాతేయ, వీరభద్ర అంజయ్య తదితరులు పాల్గొన్నారు.



గుజరాత్‌లో దళితుడిపై దాడిని ఖండించిన కేవీపీఎస్

- నిందితులను అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలి
- కేవీపీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు అతిమేల మానిక్

నవతెలంగాణ-సంగారెడ్డి

చేసిన పనికి వేతనం అడిగిన ఓ దళితుడిపై అగ్రకుల పెత్తందార్లు దాడి చేసిన ఘటనను కులవివక్ష వ్యతిరేక పోరాట సంఘం (కేవీపీఎస్) తీవ్రంగా ఖండించింది. సంగారెడ్డిలో శనివారం జరిగిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో కేవీపీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు అతిమెల మాణిక్ మాట్లాడారు. గుజరాత్ రాష్ట్రం మోర్బీలో నీలేశ్ దల్సనియా అనే దళితుడు చేసిన పనికి జీతాన్ని అడిగినందుకు అతడిపై.. విభూతి పటేల్ అమె సోదరులు నోట్లో బలవంతంగా చెప్పులు కుక్కి క్షమాపణ కోరారని అన్నారు. బీజేపీ పాలిత గుజరాత్ రాష్ట్రంలో దళితులకు రక్షణ లేదన్నారు. డబుల్ ఇంజన్ సర్కార్ అంటే దళితుల నోట్లో చెప్పులు కుక్కడమేనా అని ప్రశ్నించారు. చేసిన పనికి 16 రోజుల జీతం ఇవ్వాలని యజమానురాలు ఇంటికి వెళ్లి అడిగితే నోట్లో చెప్పులు కుక్కి క్షమాపణలు కోరడమంటే సభ్యసమాజం తలదించుకునే విధంగా ఉన్నదన్నారు. సాటి మనిషిని మనిషిగా చూడలేని పరిస్థితి నేటికీ కొనసాగుతూనే ఉందన్నారు. అంతేకాకుండా డబ్బులు గుంజుకోవడానికి వచ్చాడని తిరిగి బాధితుడిపైనే కేసు పెట్టడం దారుణమన్నారు. దళితుడిపై దాడికి పాల్పడిన అగ్రకుల పెత్తందారులపై వెంటనే ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు పెట్టి కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో కేవీపీఎస్ నాయకులు శ్రీనివాస్, హరీష్, నితీష్ తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌కు ఓటేస్తే.. కరెంట్ కట్

- బీఆర్ఎస్‌తోనే సబ్బండ వర్గాల అభివృద్ధి
- ఆడబిడ్డగా మరోమారు ఆదరించి.. ఆశీర్వదించండి
- మెదక్ ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి

నవతెలంగాణ-పాపన్నపేట

కాంగ్రెస్ పార్టీకి ఓటు వేస్తే.. కరెంట్ కట్ తప్పదని.. మళ్లీ కరెంటు కష్టాలు తప్పవని మెదక్ ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి అన్నారు. మండల కేంద్రమైన పాపన్నపేట, నామాపూర్ గ్రామాల్లో శనివారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. 60 ఏండ్ల కాంగ్రెస్ పాలనలో చేయని అభివృద్ధిని.. ముఖ్యమంత్రి కేసీఆర్ తొమ్మిదేండ్లలో చేశారన్నారు. సబ్బండ వర్గాల అభివృద్దే ధ్యేయంగా బీఆర్ఎస్ ప్రభుత్వం పని చేస్తున్నదన్నారు. రైతుల సంక్షేమమే ధ్యేయంగా 24గంటల ఉచిత కరెంటును ఇస్తున్నదన్నారు. కానీ టీపీసీసీ అధ్యక్షులు రేవంత్‌రెడ్డి రైతులకు మూడు గంటల కరెంటు చాలని చెప్పడం సిగ్గుచేటన్నారు. మెదక్ నుంచి గెలిచిన మైనంపల్లి హన్మంతరావు మెదక్‌ను ఏం అభివృద్ధి చేశారో చెప్పాలన్నారు. పదమూడేండ్ల పాటు నచ్చని మెదక్‌కు.. నేడు కొడుకును సంకలో పెట్టుకొని మళ్ళీ ప్రజలను మోసం చేయడానికి వస్తున్నాడని ఎద్దేవా చేశారు. బీజేపీ, కాంగ్రెస్ పార్టీలను నమ్మితే నట్టేట మునుగుతామన్నారు. కాబట్టి మరోవారు కారు గుర్తుకే ఓటేసి గెలిపించాలన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లాధ్యక్షులు విష్ణువర్ధన్ రెడ్డి, ఎంపీటీసీల ఫోరం అధ్యక్షులు కుబెర్, స్థానిక సర్పంచులు గురుమూర్తి గౌడ్, అంజయ్య, లింగారెడ్డి, విజయ తిరుపతి రెడ్డి, కిష్టయ్య నవీన్, బుజ్జమ్మ అషయ్య, కవిత రవీందర్, ప్రమీల గోపాల్ రెడ్డి, స్రవంతి శ్రీనివాస్, రైతు సమన్వయ కమిటీ మండలాధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.





జాతీయ స్థాయి యోగా పోటీల్లో గంగారం విద్యార్థులు

నవతెలంగాణ-కొండాపూర్

త్రిపురలో ఈనెల 23 నుంచి 27 వరకు జరుగుతున్న 67వ జాతీయ స్థాయి యోగా పోటీల్లో కొండాపూర్ మండల విద్యా ర్థు లు అద్భుత ప్రదర్శన చేశారు. మండలంలోని గంగారం పాఠశాలకు చెందిన షణ్ముఖ, విష్ణు ప్రియ అనే పదో తరగతి విద్యార్థులు మంచి ప్రదర్శన చేసి ఆకట్టుకున్నారు. కాగా యోగా ఇన్చార్జిలుగా కుమార్, రజిత, జీవన్, నాగరాజు ఉన్నారు.

సమస్యలపై గళమెత్తే గొంతుకను అసెంబ్లీకి పంపించండి

- సీపీఐ(ఎం) ఎమ్మెల్యే అభ్యర్థి మల్లికార్జున్
- విస్తృతంగా ఎన్నికల ప్రచారం

నవతెలంగాణ-రామచంద్రాపురం,పటాన్‌చెరు

ప్రజలు, కార్మికుల పక్షాన సమస్యలపై గళం ఎత్తే గొంతుకను అసెంబ్లీకి పంపించాలని సీపీఐ(ఎం) అభ్యర్థి మల్లికార్జున్ పిలుపునిచ్చారు. రామచంద్రా పురంలోని ఎక్సెల్ కంపెనీతోపాటు.. పటాన్‌చెరు పట్టణంలో, బండ్లగూడ, బీడీఎల్ భానూర్‌లో శనివారం విస్తృతంగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మల్లికార్జున్ మాట్లాడుతూ.. పటాన్‌చెరు పారిశ్రామిక ప్రాంతంలో లక్షలాదిమంది కార్మికులు, పేద ప్రజలు అనేక సమస్యలతో బాధపడుతు న్నార న్నారు. సమస్యల పరిష్కారం సీపీఐ(ఎం) నిరంతరం పోరాడుతున్నదన్నారు. పేదలకు ఇండ్ల స్థలాలు, కార్మికులకు బీమా వంటి భద్రతా సౌకర్యాలు కల్పించాలని, కార్మికులకు



కనీస వేతనం రూ.26,000 కల్పించాలని ఈఎస్ఐ, పీఎఫ్ వంటి సౌకర్యాల అమలు కోసం పెద్ద ఎత్తున ఉద్యమాలు నిర్వహించిందన్నారు. కార్మికులు చేస్తున్న పోరాటాలకు సీపీఐ(ఎం) ఎల్లప్పుడు అండగా ఉంటుందన్నారు. కాబట్టి ఆ పార్టీ నుంచి ఎన్నికల బరిలో దిగన తనను భారీ మెజార్టీతో గెలిపిస్తే.. అసెంబ్లీలో ప్రజా గొంతుకను అవుతాన న్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు రాజయ్య, సాయిలు, బాబురావు, నాయ కులు నాగేశ్వరరావు,



సీఐటీయూ నాయకులు మధుసూదన్ రెడ్డి, త్రిమూర్తులు, నారాయణ, రాములు, సంజీవ్, ఎక్సెల్ పరిశ్రమ యూనియన్ నాయకులు రామ్ రెడ్డి, రాజు, అచ్చిరెడ్డి, నాగరాజు, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

జిన్నారం : పార్టీ పార్టీ శ్రేణులు జిన్నారం మండలంలో శనివారం ప్రచార కార్యక్రమాన్ని చేపట్టారు. మల్లికార్జున్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కమిటీ సభ్యులు నర్సింలు, పార్టీ శ్రేణులు, కార్మికులు పాల్గొన్నారు.



బీఆర్ఎస్ నాయకుల ఇంటింటి ప్రచారం

నవతెలంగాణ-హత్నూర

మండలంలోని దేవులపల్లి, కాసాల గ్రామాల్లో లేబర్ వెల్ఫేర్ బోర్డు చైర్మెన్ ఉమన్నగారి దేవేందర్ రెడ్డి శనివారం ఇంటింటి ప్రచార నిర్వహించారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ కార్యక్రమాలు, గ్రామాలకు చేసిన అభివృద్ధి పనులు ఓటర్లకు వివరిస్తూ కారు గుర్తుకు ఓటు వేసి అభ్యర్థి సునీత లక్ష్మారెడ్డికి భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. బీఆర్ఎస్ నాయకత్వంలో రాష్ట్ర ప్రభుత్వం చేసిన అభివృద్ధి పనులకు సంబంధించిన పూర్తి వివరాలతో కూడిన కరపత్రాలను ఇంటింటికి అందజేశారు. ఈ కార్యక్రమంలో వీరేశం గౌడ్ ఎంపీటీసీ కుంట మీది వీరేశం, మన్నె రమేష్, శంకర్, సురేందర్ రెడ్డి, పాండు, పరంధాం గౌడ్, కృష్ణ గౌడ్, మల్లేశం, లక్ష్మణ్, హరి గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌తోనే సబ్బండ వర్గాల అభివృద్ధి

నవతెలంగాణ-న్యాల్‌కల్

బీఆర్ఎస్‌తోనే సబ్బండ వర్గాలకు అభివృద్ధి, సంక్షేమ పథకాలు అందుతున్నాయని.. కాబట్టి ఈ ఎన్నికల్లో మరోమారు కారు గుర్తుకు ఓటేసి గెలిపించుకోవాలని బీఆర్ఎస్ మామిడ్గి గ్రామాధ్యక్షుడు తుక్కారెడ్డి ప్రజలకు విజ్ఞప్తి చేశారు. మండలంలోని మామిడ్గి, రాజోల, హద్నూర్, గంగ్వార్, రేజింతల్, రాఘవపూర్ గ్రామాల్లో శనివారం ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. బీఆర్ఎస్ మేనిఫెస్టో గురించి క్లుప్తంగా వివరించారు. సన్న బియ్యం, పింఛన్ రైతుబంధు పెంపు లాంటి ఎన్నో సంక్షేమ పథకాల గురించి మేనిఫెస్టోలో ఉన్నాయని.. కాబట్టి



ప్రజలకు మరోమారు అభివృద్ధికి పట్టం గట్టాలన్నారు. కారు గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో మాణిక్‌రావును గెలిపించుకోవాలన్నారు. ప్రచారంలో బీఆర్ఎస్ మండల నాయకులు పాండురంగారావు పాటిల్, తుక్కారెడ్డి, మాణిక్‌రెడ్డి, గంగ్వార్ నిరంజన్ రెడ్డి, చంద్రప్ప, ఉపసర్పంచ్ శరణయ్య స్వామి, కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

ఘనంగా 75వ ఎన్‌సీసీ వేడుకలు



నవతెలంగాణ-ప్రజ్ఞాపూర్

గజ్వేల్ బాయ్స్ డిగ్రీ కాలేజీలో ఘనంగా 75వ ఎన్‌సీసీ దినోత్సవ వేడుకలు నిర్వహించుకున్నామని కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు. శనివారం కాలేజీలో ఎన్‌సీసీ విద్యార్థులు ఉత్సాహంగా వేడుకలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమనికి గజ్వేల్ ఏసీపీ మడత రమేష్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. అనంతరం ఏసీపీ రమేష్‌ని కాలేజీ యాజమాన్యం శాలువతో సన్మానించారు. ఈ సందర్భంగా ఏసీపీ మాట్లాడుతూ గజ్వేల్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల బాలుర సముదాయంలో 75 వ యన్‌సీసీ దినోత్సవాన్ని జరుపుకుంటున్న వారందరికీ శుభాకాంక్షలు తెలిపారు. విద్యార్థులు వాహనాలు నడిపే సమయంలో ట్రిపుల్ రైడింగ్, సిగ్నల్ జంపింగ్‌లు చేయకూడదన్నారు. బాధ్యతా రహితమైన డ్రైవింగ్ పర్యవసానాలను పలు సంఘటనలపై వివరించి విద్యార్థులను హెచ్చరించారు. అంతే కాకుండా యన్‌సీసీ యూనిఫాం అనేది ఒక గౌరవం అని, కాడెట్లకు సమాజంపై గల బాధ్యతను గుర్తు చేశారు. కళాశాల యన్‌సీసీ ఆఫీసర్ లెఫ్టినెంట్ డాక్టర్ భవాని ఈ సంవత్సరంలో యన్‌సీసీ విభాగంలో రాష్ట్ర, జాతీయ స్థాయిలో గుర్తింపు తెచ్చుకున్నారన్నారు. ఆర్మీ అటాచ్మెంట్, స్పెషల్ నేషనల్ ఇంటిగ్రేషన్, ఇంటర్ బెటాలియన్, మౌంటేనీరింగ్ శిబిరాలకు హాజరైన కాడేట్ల వివరాలను, యన్‌సీసీ బీ అండ్ సీ సర్టిఫికేట్ పరీక్షల ఫలితాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా కాడేట్లకు ర్యాంకు, సర్టిఫికేట్ డిస్ట్రిబ్యూషన్ నిర్వహించి వారిని అభినందించారు. వైస్ ప్రిన్సిపాల్ గణపతి రావు, అధ్యాపకులు బాలరాజు, విజయ భాస్కర్‌రెడ్డి, రామచంద్రం, డాక్టర్ పెద్దిరాజు పాల్గొన్నారు.

సురక్ష పథకం కింద రూ.3 లక్షల చెక్కు అందజేత



నవతెలంగాణ-సిద్దిపేట

వాసవి వనిత క్లబ్ సభ్యురాలు ఉప్పల భాగ్యలక్ష్మి మరణించగా వాసవి కుటుంబ సురక్ష పథకం కింద వారి భర్త ఉప్పల బాలయ్యకు మూడు లక్షల చెక్కు అందజేసినట్లు వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ సీనియర్ ఉపాధ్యక్షులు గంప శ్రీనివాస్ తెలిపారు. శనివారం ఆయన మాట్లాడుతూ గతంలో సభ్యుడైన పెద్ది ప్రభాకర్ మరణించగా వారి కుటుంబానికి రూ.7 లక్షల చెక్కు అందజేయడం జరిగిందని, వాసవి క్లబ్ సభ్యులు వాసవి కుటుంబ సురక్ష పథకం సభ్యత్వం తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఇంటర్నేషనల్ ఉపాధ్యక్షుడు కొర్తివాడ రాజేందర్, ఇంటర్నేషనల్ కోఆర్డినేటర్ గంప కృష్ణమూర్తి, డిస్టిక్ ఇన్చార్జి మాంకాల నవీన్ కుమార్, జోన్ చైర్మన్ సోమ వనజ, వనిత వాసవి, యూత్ క్లబ్ అధ్యక్షులు తొడుపునూరి కృష్ణవేణి, చింత రాజేంద్రప్రసాద్, అర్వపల్లి హరికిరణ్, రీజియన్ సెక్రెటరీ మంకాల శ్రీనివాస్, నేతలు పుల్లూరు శశాంక్, సోమ శివకుమార్, చకిలం రవీందర్, బూరుగు వేణుగోపాల్, అయిత శంకర్, మరియాల వీరేశం, కొండూరు మహేష్, ఉప్పలంచ భూమిరాజు, శివ్వ శ్రీనివాస్, మంకాల సంతోష్, అల్లాడి వెంకటేశం, బుచ్చి రాములు, బుక్క శివ, తిమిశెట్టి విజయలక్ష్మి పాల్గొన్నారు.

బలహీన వర్గాల అభ్యున్నతే బీఆర్ఎస్ లక్ష్యం



నవతెలంగాణ-ప్రజ్ఞాపూర్

బీఆర్ఎస్ పేద బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం పనిచేస్తుందని 15వ వార్డు కౌన్సిలర్ ఉప్పల మెట్టయ్య అన్నారు. శనివారం వార్డులో బీఆర్ఎస్ ఇంటింటి ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గజ్వే ప్రజ్ఞాపూర్ మున్సిపల్ పేద బడుగు బలహీన వర్గాల ప్రజల కోసం సీఎం కేసీఆర్ ఎంతో శ్రమిస్తున్నారన్నారు. పేదల కడుపు నింపే పెద్దన్నగా వందల సంక్షేమ పథకాలు అమలు చేశారన్నారు. ఎలాంటి సమస్యలు ఉన్న తమ దృష్టికి వస్తే సత్వరమే పరిష్కారం కోసం పనిచేస్తానన్నారు. అధిక మెజార్టీతో సీఎం కేసీఆర్ గెలిపించాలని కోరారు. నాయకులు కుర్రె సాయి రెడ్డి, తుమ్మ నరసింహులు, మామిడి నరేష్, కుర్రే మహేందర్ రెడ్డి, మామిడి సురేష్, కుర్రె కరుణాకర్, మర్రి స్వామి, బెదిరమైన కుమార్, ఎల్ల శ్రీనివాస్, ఎల్ల వెంకటేశం, బోయిని యాదయ్య, కొంగాల వేణు, కోణమైన రమేష్, పాసికంటి శ్రీనివాస్, ఆడెపు నాగరాజు, ఎల్లస్వామి, జంగాపల్లి మధు, పూదరి శ్రీకాంత్, ఎండీ రఫిక్, ఎండి యూనిస్, పాల్గొన్నారు.

అక్షర పాఠశాలలో మాక్ పోలింగ్



నవతెలంగాణ-జగదేవపూర్

మండల కేంద్రంలో గల అక్షర పాఠశాలలో విద్యార్థు లతో శనివారం నమూనా ఎన్నికలు నిర్వహించారు. విద్యార్థులు పోలింగ్ అధికారు లుగా విధులు నిర్వహి ంచారు. వారు పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓట్లను వేశారు. విద్యార్థులు ఎన్నికల బరిలో నిలిచిన 7మంది విద్యార్థులుకు వారికి బస్, పుస్తకం, పెన్సిల్, వాటర్ బాటిల్, బ్యాగ్, చెక్‌మార్ గుర్తులు విద్యార్థులు కేటాయించగా గత రెండు రోజుల నుంచి ప్రచారాన్ని నిర్వహించుకున్నారు. విద్యార్థుల్లో కూడా పోటీతత్వం నెలకొంది. పోలింగ్ జరిగే విధానాన్ని విద్యా ర్థుల కు కళ్ళకు కట్టినట్టు వివరించారు. అనంతరం ఎన్నికైన విద్యార్థి రోహన్ రెడ్డిని యాజమాన్యం అభినందించారు. కరె స్పాడెంట్ రామస్వామి, ప్రిన్సిపల్ సంతోషి జ్యోతి, వైస్ ప్రిన్సిపాల్ సుదర్శన్ పాల్గొన్నారు

ప్రభాకర్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలి

కుర్మ సంఘం మండల అధ్యక్షుడు దేవునూరి పోచయ్య.



నవతెలంగాణ-తొగుట

మెదక్ ఎంపీ,బీఆర్ఎస్ పార్టీ దుబ్బాక ఎమ్మెల్యే అభ్యర్థి కొత్త ప్రభాకర్ రెడ్డి బారి మెజారిటీ గెలిపించాలని కుర్మ సంఘం మండల అధ్యక్షుడు దేవునూరి పోచయ్య కోరారు. శనివారం ఆయన మాట్లాడుతూ అభ్యర్థి కొత్త ప్రభాకర్ రెడ్డికి మద్దతుగా తనయుడు పృథ్వి కృష్ణారెడ్డి ప్రచారం పాల్గొన్న సందర్భంగా ఆయనకు కుర్మ సంఘం ఆధ్వర్యంలో గొంగడి,గొర్రె పిల్లను బహుకరించామన్నారు. ఎన్ని కల ప్రచారంలో ఉన్న ఎంపీపై దుండగుడు కత్తితో దాడి చేసి గాయపరిచారని ఆవేదన వ్యక్తం చేశారు. చికిత్స పొంది రెస్టు తీసుకుంటున్న తండ్రి విజయం కోసం ఆయన కుమారుడు ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ పారుఖ్ హుస్సేన్,కో అప్షన్ సభ్యులు యండి కలీమోద్దీన్,కుర్మ సంఘం సభ్యులు, గ్రామ ప్రజలు తదితరులు ఉన్నారు.

రామకోటి రామరాజుకు ఘన సన్మానం



నవతెలంగాణ-గజ్వేల్

ఆధ్యాత్మిక కళకు ఊపిరి పోసి తన కలంతో ఎన్నో రకాలుగా ఎన్నో చిత్రాలను స్వచ్ఛందంగా తానే చిత్రించి ఆ చిత్రం ద్వారా ఎన్నో రకాల సందేశాలను ఇవ్వడం రామకోటి రామరాజు కళాకారునికే చెందిందని శనివారం సత్యసాయి సేవా సమితి సంస్థ వారు జ్ఞాపికను అందజేసి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రామకోటి రామరాజు కృషి, పట్టుదల అభినందనీయమన్నారు. సత్యసాయి బాబా చిత్రాలను గత కొన్ని సంవత్సరాల నుంచి చిత్రిస్తున్నారని, ప్రతి సంవత్సరం కొత్త రకంగా భారీ సాయిబాబు చిత్రాన్ని చిత్రించి భక్తులందరి ప్రేమ, అభిమానాన్ని పొందడం రామకోటి రామరాజుకే సాధ్యమన్నారు.

గతుకుల గజ్వేల్ బతుకుల గజ్వేల్‌గా మారింది



నవతెలంగాణ-ప్రజ్ఞాపూర్

గతుకుల గజ్వేలు బతుకుల గజ్వేల్‌గా మార్చిన ఘనత సీఎం కేసీఆర్‌కు దక్కుతుందని పదవ వార్డు కౌన్సిలర్ మహమ్మద్ రహీం అన్నారు. శనివారం వార్డులో ఇంటింటికి బీఆర్ఎస్ ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఒకప్పుడు గజ్వేల్‌లో ఎలాంటి పనులు లేక ఎలా బతకాలి అనే ఆలోచనతో ప్రజలు నివసించేవారన్నారు. సీఎం కేసీఆర్ 10 ఏళ్ల కిందట గజ్వేల్ అసెంబ్లీ నియోజకవర్గ ఎమ్మెల్యేగా పోటీ చేసి గెలిచారన్నారు. ఆ సమయం నుంచి గతుకుల గజ్వేల్ బతుకుల గజ్వేల్‌గా మారడం కళ్ళరా చూసామన్నారు. అందుకనే ప్రజలు అభివృద్ధిని చూసి మరోసారి సీఎం కేసీఆర్‌కు పట్టం కట్టాలని ఉత్సాహంగా ఉన్నారన్నారు. సీఎం కేసీఆర్ గజ్వేల్ నియోజకవర్గం ఎమ్మెల్యేగా రావడమే నియోజకవర్గ ప్రజల అదృష్టమన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు గంగిశెట్టిరాజు, బండిఅరుణ్, నర్సింలు, యాదగిరి, రమేష్, శివసాగర్ పాల్గొన్నారు.

బీఆర్ఎస్ అభ్యర్థి హరీశ్‌రావును గెలిపించాలి



నవతెలంగాణ-నంగునూరు

సిద్దిపేట బీఆర్ఎస్ అభ్యర్థి, మంత్రి తన్నీరు హరీశ్‌రావును గెలిపించాలని తెలంగాణ ముది రాజు సంఘం నంగునూరు మండల అధ్యక్షులు పిల్లి నారాయణ ముదిరాజు అన్నారు. మండల ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో మైసంపల్లి, తిమ్మాయిపల్లి, భాషాయిగూడెం తదితర గ్రామాల్లో ప్రచారం నిర్వహించారు. హరీశ్‌రావుకు లక్షన్నర మెజారిటీ లక్ష్యంగా ముదిరాజ్‌ల పూర్తి మద్దతుతో ఈ ప్రచారం జరుగుతోందని వివరించారు. ఈ కార్యక్రమంలో ముదిరాజ్ సంఘం నాయకులు కొండిల్ల రాజు, భీమరి కనకరాజు, గౌరబోయిన స్వామి, సొప్పరి రమేష్, పోతిరెడ్డి పర్శరాములు, ద్యాగల శ్రీనివాస్, అప్పిసు నర్సింలు, వెంకటయ్య, మోటం శ్రీనివాస్ పాల్గొన్నారు.

ఘనంగా అష్టాదశ శక్తిపీఠ ప్రతిష్ట మహోత్సవాలు



నవతెలంగాణ-కొండపాక

కొండపాక ఆనంద నిలయం ఆవరణలో అష్టాదశ శక్తిపీఠ సహిత ఉమా రామలింగేశ్వర స్వామి ప్రతిష్ఠ మహోత్సవాలు శనివారం పుష్పగిరి పీఠాధిపతి విద్యాశంకర భారతి స్వామి పర్యవేక్షణలో ఘనంగా ప్రారంభమయ్యాయి. ఉత్సవాలు మూడు రోజులపాటు జరుగుతాయి. ఉత్సవాలలో భాగంగా వరుణాయనము, గోపూజ, గురు వందనం, శాంతి పాఠము, గణపతి పూజ, పుణ్యాహవాచనము, మాతృకా, నాందీ దేవత ఆహ్వానము, దీక్షాధారణ, పంచగవ్యప్రాశన, రక్షాబంధనము, యోగినీ, బ్రహ్మాది దేవతల ఆవాహనములు, కలశ స్థాపనలు వేద పారాయణము మూల మంత్ర జపములు, చండీ పారాయణము జరిగాయి. సాయంత్రం అగ్ని మథనము. కుండ సంస్కారము, అగ్ని ప్రతిష్ఠ పర్యగ్నికరణము. బిలాధి దాసము, పంచగవ్యాధివాసములు కార్యక్రమాలు జరిగాయి. పుష్పగిరి పీఠాధిపతినే పూర్ణకుంభంతో వేద మంత్రాల మధ్య స్వాగతం పలికారు. కార్యక్రమాల్లో ఆనంద నిలయం ట్రస్ట్ సలహాదారు ప్రభుత్వ సలహాదారు కె.వి.రమణాచారి పాల్గొన్నారు.

స్నేహితుని కుటుంబాన్ని ఆర్థిక సహాయం

నవతెలంగాణ-గజ్వేల్

చనిపోయిన స్నేహితుని కుటుంబానికి ఆర్థిక సహాయం కోసం అందరూ ఒక్కటైనట్లు 2006-07 పదవ తరగతి బ్యాచ్ పూర్వ విద్యార్థులు శివకుమార్ అన్నారు. శనివారం ప్రజ్ఞాపూర్ మున్సిపల్ పరిధిలోని పల్లెపహాడ్ గ్రామానికి చెందిన కేసరి వెంకటేష్ ఇటీవల మృతి చెందడంతో వెంకటేష్ సతీమణికి రూ.26,500 ఆర్థిక సాయం అందించామన్నారు. సిరి మిల్ల రాజు, కీసర మహేష్, కీసరి హరి, కీసరి రమేష్, కేసరి నరేష్, రేణుక, శ్యామల, నాయకం రూప, అరుణ, పుదిరాజు, కనకయ్య పాల్గొన్నారు.

ఇంటింటి ప్రచారంలో గౌటి మల్లేష్



నవతెలంగాణ-దుబ్బాక

రాష్ట్ర సామాన్య ప్రజా పార్టీ దుబ్బాక ఎమ్మెల్యే అభ్యర్థి గౌటి మల్లేష్ శనివారం ఇంటింటి ప్రచారాన్ని నిర్వహించారు. పురపాలిక పరిధిలోని చెల్లాపూర్, దుంపలపల్లి వార్డుల్లో, మండల పరిధిలోని రాజక్కపేట, పద్మశాలిగడ్డ, బల్వంతాపూర్, హసన్ మీరాపూర్, అప్పనపల్లి గ్రామాల్లో ఇంటింటి ప్రచారాన్ని నిర్వహించారు. ప్రజాసేవకాంక్ష ఉన్న యువకుడినని, ఒకసారి అవకాశమిస్తే నిరంతరం ప్రజల కష్టసుఖాల్లో పాల్పంచుకుంటానన్నారు. బ్యాట్ గుర్తుకు ఓటు వేసి తనను ఎమ్మెల్యేగా గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు.

కేసీఆర్ హయంలోనే మున్సిపల్ అభివృద్ధి



నవతెలంగాణ-గజ్వేల్

సీఎం కేసీఆర్ హయంలోని మున్సిపల్ అభివృద్ధి జరిగిందని గజ్వేల్ మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ దుబ్బాల అరుణ భూపాల్ రెడ్డి అన్నారు. శనివారం గజ్వేల్ మున్సిపల్ పరిధిలోని 17వ వార్డులో ఇంటింటి ప్రచారం నిర్వహించి మాట్లాడుతూ కాంగ్రెస్, బీజేపీలకు ఓట్లు అడిగే నైతిక హక్కు లేదన్నారు. కోట్లాది రూపాయల అభివృద్ధి పనులను కేసీఆర్ చేపట్టారన్నారు. ఈటెల రాజేందర్ కక్ష సాధింపు చర్యలు తప్ప గజ్వేల్ ప్రజల మీద ప్రేమతో పోటీ చేయడం లేదన్నారు. కారు గుర్తుకు ఓటు వేసి సీఎం కేసీఆర్‌ను గెలిపించాలన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మహిళా నాయకులు మంజుల, స్రవంతి, నీలావతి, విజయ, రజియా, ఫర్జానా పాల్గొన్నారు.

రాష్ట్రంలో బీఆర్ఎస్ ప్రభంజనాన్ని ఎవరు అపలేరు



నవతెలవగాణ-గజ్వేల్

తెలంగాణ రాష్ట్రంలో బీఆర్ఎస్ ప్రభంజనాన్ని ఎవరు అపలేరని మర్కుక్ జెడ్పిటిసి మంగమ్మ రామచంద్రం, మంద బాల్ రెడ్డిలు అన్నారు. శనివారం మండల పరిధిలోని చేబర్తి గ్రామంలో కేసీఆర్‌కు మద్దతుగా సర్పంచ్ అశోక్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ రాందాస్ గౌడ్‌తో కలిసి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ రాష్ట్రంలోని గడపగడపకు బీఆర్ఎస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు అందుతున్నాయన్నారు. సీఎం కేసీఆర్ చేస్తున్న అభివృద్ధి సంక్షేమ పథకాలే పార్టీని గెలిపిస్తాయన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అన్ని వర్గాల సంక్షేమమే లక్ష్యంగా పనిచేస్తుందని, ఎన్నికలలో ఎలాగైనా అధికారంలోకి రావాలని కాంగ్రెస్, బీజేపీలు కొత్త ఎత్తుగడలు వేస్తూ కేసీఆర్ ప్రభుత్వంపై అన్ని అసత్య ఆరోపణలు చేస్తున్నారని విమర్శించారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ స్వామి, గ్యారమల్లేశం, నాయకులు గణేష్, భాస్కర్, ఆంజనేయులు, బాలకృష్ణ, కనకయ్య శ్రీను, విజయ్, రాజు తదితరులున్నారు.

కరెంటు కావాలంటే కారు రావాలి

గజ్వేల్, సిద్దిపేటకు దీటుగా జనగామ అభివృద్ధి
పల్లా కు అండగా నేనుంటా
ఆర్థిక శాఖ మంత్రి తన్నీరు హరీష్ రావు

నవతెలంగాణ-మద్దూరు

తెలంగాణ రాష్ట్రంలో 24 గంటల కరెంటు కావాలంటే కారు రావాలని కాంగ్రెస్ వస్తే మూడు గంటల కరెంటు వస్తుందని ఆర్థిక శాఖ మంత్రి తన్నీరు హరీష్ రావు అన్నారు, శనివారం మద్దూరు మండల కేంద్రంలో బిఆర్ఎస్ జనగామ ఎమ్మెల్యే అభ్యర్థి పల్లా రాజేశ్వర్ రెడ్డి,గెలుపు కోసం ఎన్నికల ప్రచారంలో భాగంగా మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు, ఎమ్మెల్యేలు ముత్తిరెడ్డి యాదగిరి రెడ్డి,తాటికొండ రాజయ్య లతో కలిసి రోడ్ షో నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీపీ బద్దిపడగ కృష్ణారెడ్డి మంత్రి హరీష్ రావు,పల్లా రాజేశ్వర్ రెడ్డి, లను గజమాలతో ఘనంగా స్వాగతం పలికారు అనంతరం మంత్రి హరీష్ రావు మాట్లాడుతూ..పల్లా రాజేశ్వర్ రెడ్డి గెలిస్తే గజ్వేల్, సిద్దిపేట నియోజకవర్గాల మాదిరిగా జనగామను అభివృద్ధి చేస్తాడని ఆయన తెలిపారు,కాంగ్రెస్ వస్తే కరెంటు కష్టాలు తప్పవని హెచ్చరించారు,కాంగ్రెస్ ప్రభుత్వం 60 ఏళ్ల పాలనలో ప్రజలకు కరువు తప్ప లేదని సీఎం కేసీఆర్ 9 ఏళ్ల పాలనలో కరువు కానరాలేదని ఆయన తెలిపారు,బిజెపి పేద ప్రజలపై జిఎస్టి భారం మోపి ఏం ముఖం పెట్టుకొని ఎన్నికలలో తిరుగుతున్నారని ఆయన అన్నారు,కర్ణాటక రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తెచ్చేందుకు కాంగ్రెస్ నాయకులు రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ, ప్రచారాలు చేసి గ్యారెంటీలు ఇచ్చి అక్కడి ప్రజలను మోసం చేశారని ఆయన అన్నారు.పేద ప్రజలకు సంక్షేమ పథకాలు రావాలంటే బిఆర్ఎస్ అధికారంలోకి రావాలని ఆయన తెలిపారు ప్రజలు పల్లా రాజేశ్వర్ రెడ్డిని ఆదరించి భారీ మెజార్టీతో గెలిపించాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో ఎంపీపీ బద్దిపడగ కృష్ణారెడ్డి, వైస్ ఎంపీపీ మలిపెద్ది సుమ మల్లేశం,మద్దూరు, దూల్మిట్ట మండల అధ్యక్షులు మేక సంతోష్ కుమార్, మంద యాదగిరి,సర్పంచుల ఫోరం మండల అధ్యక్షులు వంగా భాస్కర్ రెడ్డి,చొప్పరి వరలక్ష్మి సాగర్,ఎంపీటీసీల ఫోరం మండల అధ్యక్షుడు ఆకుల యాదగిరి, సర్పంచులు,ఎంపీటీసీలు, మండల ఉపాధ్యక్షుడు మంద సుమన్, వివిధ గ్రామాల నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



దుబ్బాక అభివృద్ధి బీఆర్ఎస్‌తోనే సాధ్యం



నవతెలంగాణ-మిరుదొడ్డి

దుబ్బాక నియోజకవర్గం బీఆర్ఎస్‌తోనే సాధ్యమవుతుందని జెడ్పి చైర్మన్ రోజా శర్మ, ఎమ్మెల్సీ పార్క్ హుస్సేన్, దుబ్బాక ఎమ్మెల్యే అభ్యర్థి కొత్త ప్రభాకర్ రెడ్డి సతీమణి మంజులత అన్నారు. శనివారం ఎన్నికల ప్రచారంలో భాగంగా అక్బర్‌పేట్ భూంపల్లి మండలంలోని కూడవెల్లి, మోతే గ్రామంలో ఇంటింటి ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నియోజకవర్గం అభివృద్ధి చెందాలంటే కొత్త ప్రభాకర్ రెడ్డికి ఓటు వేసి గ్రామాలను మరింత అభివృద్ధి చేయించుకునే విధంగా ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు సోలిపేట సతీష్ రెడ్డి, మండల అధ్యక్షుడు జీడిపల్లి రవి, సురేష్, మల్లారెడ, పంజాల శ్రీనివాస్ గౌడ్, సర్పంచులు వంజరి శ్రీనివాన్, మురళి భూపాల్, జీడిపల్లి శీను పాల్గొన్నారు.

దుబ్బాకలో గులాబీ జెండా ఎగరడం ఖాయం

నియోజకవర్గంలో అసెంబ్లీ ఎన్నికల్లో గులాబీ జెండా ఎగురుతుందని వైస్ ఎంపీపీ పోలీస్ రాజులు, కోఆప్షన్ సభ్యుడు హైమద్, సర్పంచ్ కిష్టయ్యలు అన్నారు. శనివారం మండలంలోని అల్వాల గ్రామంలో ఇంటింటికి తిరుగుతూ బీఆర్ఎస్ అభ్యర్థి కొత్త ప్రభాకర్ రెడ్డికి మద్దతుగా ప్రచారం నిర్వహించారు. గత ఉప ఎన్నికల్లో గెలిచిన రఘునందన్ రావు నియోజకవర్గ అభివృద్ధి కోసం చేసిందేమీ లేదన్నారు. నియోజకవర్గ అభివృద్ధి కోసం అనునిత్యం కృషి చేస్తున్న కొత్త ప్రభాకర్ రెడ్డికి ఓటు వేసి గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో ప్రసాద్, భాను, ప్రశాంత్, రంజిత్ పాల్గొన్నారు.



రఘునందన్ రావు, ప్రభాకర్ రెడ్డిలను ఇంటికి పంపాలి

కాంగ్రెస్ దుబ్బాక ఎమ్మెల్యే అభ్యర్థి చెరుకు శ్రీనివాస్ రెడ్డి

నవతెలంగాణ-రాయపోల్

బీఆర్ఎస్ ఎంపి కొత్త ప్రభాకర్ రెడ్డి, బీజేపి ఎమ్మెల్యే రఘునందన్ రావు ఇద్దరిని ఇంటికి పంపిస్తేనే దుబ్బాక నియోజకవర్గం అభివృద్ధి చెందుతుందని కాంగ్రెస్ దుబ్బాక ఎమ్మెల్యే అభ్యర్థి చెరుకు శ్రీనివాస్ రెడ్డి అన్నారు. శుక్రవారం రాయపోల్ మండలంలోని అనాజీపూర్, చిన్న మాసాన్‌పల్లి, అరేపల్లి, లింగారెడ్డిపల్లి, ముంగిస్‌పల్లి, రాంసాగర్, కొత్తపల్లి, రాయపోల్ గ్రామాలలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎంపీ కొత్త ప్రభాకర్ రెడ్డి రెండు పర్యాయాలు గెలిచి దుబ్బాక నియోజకవర్గంలో ఏమి అభివృద్ధి చేశారో, నిరుద్యోగులకు 3 వేల నిరుద్యోగ భృతి ఇస్తామని ఎంతమందికి ఇచ్చారో చెప్పాలన్నారు. గతంలో దివంగత మంత్రి చెరుకు ముత్యం రెడ్డి చేసిన అభివృద్ధి తప్ప ప్రభాకర్ రెడ్డి, రఘునందన్ రావు చేసిందేమీలేదన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షులు తప్పేట సుధాకర్, బ్లాక్ అధ్యక్షులు కనకయ్య, ఉపాధ్యక్షులు దయాకర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి ఇప్ప మల్లేశం, అధికార ప్రతినిధి కృష్ణ గౌడ్, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు దయాకర్, ఎన్ఎస్ఈఐ అధ్యక్షులు కరుణాకర్, ఎస్సీ సెల్ అధ్యక్షులు యాదగిరి, నాయకులు బాకి మల్లేశం, సాయిబాబా, దుర్గాప్రసాద్, కృష్ణారెడ్డి, మన్నె కృష్ణ, పెంటయ్య, కొత్తపల్లి స్వామి, భూపతిరావు, లక్ష్మారెడ్డి, గొల్లపల్లి మహేష్ పాల్గొన్నారు.



మేమంతా కేసీఆర్ వైపే



మెదక్ ఎమ్మెల్సీ డాక్టర్ యాదవ రెడ్డి

నవతెలంగాణ-గజ్వేల్

గజ్వేల్ ప్రజ్ఞాపూర్ ప్రజలు మేమంతా కేసీఆర్ వైపే ఉన్నామని మెదక్ ఎమ్మెల్సీ డాక్టర్ యాదవరెడ్డి, మాజీ ఎమ్మెల్సీ సుధాకర్ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ నేతి చిన్న రాజమౌళి, నాచారం టెంపుల్ మాజీ చైర్మన్ కొట్టాల యాదగిరి అన్నారు. శనివారం పట్టణంలో స్థానిక సంతోష్ థియేటర్ నుంచి సంగుపల్లి వరకు సుమారు రెండు కిలోమీటర్ల పొడుగునా వ్యాపార సంస్థలు, ఇండ్ల వద్దకు వెళ్లి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బీజేపీ, కాంగ్రెస్‌ల ప్రచారాలు వాపే అని వారు విమర్శించారు. కేసీఆర్‌ను భారీ మెజార్టీ గెలిపిస్తామని ఏకగ్రీవ తీర్మానాలు చేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేషన్ చైర్మన్ భూమి రెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ జకీర్, సిద్దిపేట జిల్లా బీఆర్ఎస్ యూత్ నేత నేతి చిన్న సంతోష్ కుమార్, అధ్యక్షులు నవాజ్ మేరా పాల్గొన్నారు.

18 వార్డులో బీఆర్ఎస్ శ్రేణుల ప్రచారం



నవతెలంగాణ-దుబ్బాక

పురపాలిక కేంద్రంలోని 18వ వార్డులో శనివారం ఎంపీ, బీఆర్ఎస్ దుబ్బాక ఎమ్మెల్యే అభ్యర్థి కొత్త ప్రభాకర్ రెడ్డికి మద్దతుగా బీఆర్ఎస్ శ్రేణులు ఇంటింటి ప్రచారాన్ని శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కొత్త ప్రభాకర్ రెడ్డి తోనే దుబ్బాక అభివృద్ధి జరుగుతుందన్నారు. 30వ తేదిన జరిగే ఎన్నికలలో కారు గుర్తుకు ఓటు వేసి కొత్త ప్రభాకర్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ దుబ్బాక నియోజకవర్గ హార్డ్ వర్కర్ పండు, బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

అభివృద్ధి ఫలాలను అందించిన కేసీఆర్



నవ తెలంగాణ-గజ్వేల్

అభివృద్ధి ఫలాలను గజ్వేల్ ప్రజలకు ముఖ్యమంత్రి కేసీఆర్ అందించినట్లు గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ 11వ వార్డు కౌన్సిలర్ గన్నెట్టి చందన రవీందర్ అన్నారు. శనివారం వార్డులో ఇంటింటి ప్రచారంలో భాగంగా కేసీఆర్ విజయం కోసం కారు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలన్నారు. మున్సిపల్ అభివృద్ధి 2014 నుంచి శరవేగంగా అభివృద్ధి జరుగుతుందన్నారు. బీజేపీ, కాంగ్రెస్టలతో అభివృద్ధి సాధ్యం కాదని గజ్వేల్ ప్రజలకు అర్థమై రెండుసార్లు కేసీఆర్‌ను గెలిపించారని, మూడోసారి ముఖ్యమంత్రిని చేసేందుకు గజ్వేల్ ప్రజలు సిద్ధంగా ఉన్నారన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు పరమేశ్వరిచారి పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌తోనే అందరికీ సంక్షేమ పథకాలు



నవతెలంగాణ-బెజ్జంకి

బీఆర్ఎస్ ప్రభుత్వంతోనే రాష్ట్ర ప్రజలందరికీ సంక్షేమ పథకాలు అందుతాయని బీసీ సెల్ మండల అధ్యక్షుడు కల్లూరీ రవి శనివారం విజ్ఞప్తి చేశారు. గ్రామాల సారూప్యత మార్పునకు హరితహారం, పల్లె పకృతి వనం, సీసీ రోడ్లు, నూతన గ్రామ పంచాయతీ, మహిళ, కుల సంఘాల భవనాల నిర్మాణం, ప్రజల సంక్షేమానికి కళ్యాణ లక్ష్మి, దళిత బందు, బీసీ బంధు, వృద్దులు, ఒంటరి మహిళల కనీస జీవనాదారానికి పెన్షన్లు, రైతుల సంక్షేమానికి రైతు బందు, ఉచిత విద్యుత్, రైతు బీమాతో ఆర్థిక భరోసా ఇచ్చిన సీఎం కేసీఆర్ ప్రభుత్వానికి మళ్లీ గెలిపించాలని కల్లూరీ రవి నియోజకవర్గ ప్రజలను కోరారు.

కేసీఆర్‌కు మద్దతుగా ఆటో డ్రైవర్లు



నవతెలంగాణ-గజ్వేల్

మల్లన్న సాగర్‌కు ముంపు గ్రామాల ఆర్ అండ్ ఆర్ కాలనీల ఆటో డ్రైవర్లు దాదాపు 80 మంది ఎఫ్‌డీసీ చైర్మన్ వంటేరు ప్రతాపరెడ్డి సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. వారికి గులాబీ కండువా వేసి పార్టీలోకి ఆహ్వానించారు. ఆర్అండ్ఆర్ కాలనీ ఆటో డ్రైవర్ల అందరూ కేసీఆర్‌కు మద్దతు తెలుపుతూ సీఎం కేసీఆర్‌తోనే తమ సమస్యలు పరిష్కారం అవుతాయని కేసీఆర్‌కు అండగా ఉంటారని తెలిపారు. కేసీఆర్ ఆటో డ్రైవర్ల అందరికీ ఫిట్నెస్ టాక్స్ చార్జీలు మాఫీ చేసినందుకు ప్రత్యేకమైన ధన్యవాదాలు తెలిపారు.

దుబ్బాకలో ప్రభాకర్ రెడ్డి విజయం ఖాయం



నవ తెలంగాణ-దుబ్బాక

దుబ్బాకలో ఎంపీ, బీఆర్ఎస్ దుబ్బాక ఎమ్మెల్యే అభ్యర్థి కొత్త ప్రభాకర్ రెడ్డి విజయం ఖాయమైందని బీఆర్ఎస్ జిల్లా సీనియర్ నాయకులు బండి రాజు అన్నారు. సీఎం కేసీఆర్ పాలన, సంక్షేమ పథకాలు, కొత్త ప్రభాకర్ రెడ్డి మంచితనమే దుబ్బాకలో బీఆర్ఎస్ గెలుపునకు శ్రీరామరక్ష అని కొనియాడారు. శనివారం పట్టణ కేంద్రంలోని 12వ వార్డులో బీఆర్ఎస్ వార్డు అధ్యక్షులు తుమ్మ శేఖర్‌తో కలిసి వ్యాపారస్తులు, కార్మికులకు బీఆర్ఎస్ మేనిఫెస్టో వివరిస్తూ ప్రచారాన్ని నిర్వహించారు. కొత్త ప్రభాకర్ రెడ్డికి ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలన్నారు.